## మెదక్ జిల్లాలో బిఆర్ఎస్ నేతల పర్యటన



మెదక్ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో హరీశ్ రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం పర్యటించింది. రాజీపేట గ్రామంలో వరదలో చిక్కుకొని చనిపోయిన సత్యం కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 'మెదక్ జిల్లా రాజీపేట వరదల్లో చిక్కుకొని ఇద్దరు కరెంటు- పోల్ ఎక్కి నాలుగైదు గంటలపాటు- సహాయం కోసం ఎదురు చూశారు. జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగానికి సమాచారమిచ్చినా వారు పట్టించుకోలేదు.. మధ్యాహ్నం కరెంట్ పోల్ కూడా కొట్టుకుపోవడంతో వారు చనిపోయారు. హెలికాప్టర్ పంపించి ఉంటే వాళ్లు ప్రాణాలతో దక్కేవారు. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమే. చనిపోయిన రెండు కుటుంబాలకు రూ.25 లక్షల ఆర్థిక సహాయం చేయాలన్నారు. నష్టపోయిన పంట పొలాలకు ఎకరానికి రూ.25 వేల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలి. మెదక్ ముంపు ప్రాంతాలకు ప్రజలు సహాయక చర్యల కోసం ఎదురుచూస్తున్నారు. తాగునీరు మెదక్ జిల్లాలో భారీ వర్షాలతో నీట మునిగిన ప్రాంతాల్లో సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి పర్యటించారు.

## విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు

అమరావతి,ఆగస్టు 28

విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ప్రభుత్వం అధికారిక ప్రకటన చేసింది. హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ తరహాలో విశాఖలోని మధురవాడ దగ్గర 500 ఎకరాల్లో డేటా సిటీని అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. హౌసింగ్ డేటా సెంటర్లు, కృత్రిమ మేధ (ఏఐ) హబ్‌ల ఏర్పాటుకు అందులో చోటు- కల్పించనుంది. డీప్ -టె-క్నాలజీ, బిగ్ డేటా, ఏఐ రంగాల్లో ప్రపంచ వ్యాప్తంగా విస్తృత అవకాశాలున్నాయని భావిస్తున్న ప్రభుత్వం.. వాటిని అందిపుచ్చుకోవడానికి ఈ డేటా సిటీ-పై ప్రత్యేక దృష్టి సారించింది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖలో ఐటీ- రంగం అభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకుంది.

ఐటీ- మంత్రి లోకేశ్ ఆలోచనలకు అనుగుణంగా 'డేటా సిటీ-' రూపుదిద్దుకోనుంది. విశాఖకు వచ్చే ఐటీ- ఆధారిత కంపెనీలకు డేటా సిటీ-ని కేంద్రంగా చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన. విశాఖలో 6 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్ ఏర్పాటును ధ్రువీకరిస్తూ ఇన్వెస్ట్ ఇండియా ఎక్స్‌లో పోస్టు చేసింది. దీనిపై కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ కూడా అధికారికంగా నిర్ధరించింది. ఒక గిగావాట్ సామర్థంతో ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో నిర్మాణం కానుంది. గ్రీన్ ఎనర్జీ వినియోగంతో గేమ్ ఛేంజర్‌గా నిలవనుంది. మూడు సముద్రపు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ల ద్వారా విశాఖలో ఈ కేంద్రం ఏర్పాటు-కానుంది. ముంబయికి రెండు రెట్ల సామర్థంతో రూపుదిద్దుకోనుంది.

## ఆటోను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

బెగంళూరు,ఆగస్ట్28 మంగళూరులో గురువారం ఘోర రోడ్డుప్రమాదం సంభవించింది. కర్ణాటక ఆర్టీసీ బస్సు బ్రేక్ ఫెయిల్ కావడంతో నియంత్రణ కోల్పోయి బస్టాండ్ వద్ద వేచి ఉన్న వారిపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో బస్సు ఒక ఆటోను ఢీకొట్టగా.. అది పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యింది. ఆ క్రమంలో ఆటో డ్రైవర్‌తో సహా మొత్తం ఆరుగురు ఘటనా స్థలంలోనే మరణించారు. వీరిలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఉన్నారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఆటో డ్రైవర్‌తోపాటు- ఆటోలో ఉన్న ప్రయాణికులు కూడా ఉన్నారు. బస్టాప్ దగ్గర వేచి ఉన్న ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుత ున్నారు. ఇంకా మరికొంతమందికి గాయాలయ్యాయి. ఈ విషాదకర ఘటన గురువారం మధ్యాహ్నం జరిగింది. బస్సు మంగళూరు నుంచి కాసరగోడ్ వెళ్తుండగా ప్రమాదం జరిగిందని మంజేశ్వర్ ఎమ్మెల్యే అష్రఫ్ తెలిపారు.

## క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ దిశగా మారాలి



నిర్వహణ, వసతులు మెరుగుపర్చడం, కోచ్‌లు, -ట్రైనర్‌లకుశిక్షణ, క్రీడా పాలసీలో వివిధ అంశాలపై ప్రణాళికరూపకల్పన, అమలుకు సబ్‌మిటీల ఏర్పాటుకు బోర్డు తీర్మానాలు చేసింది. తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డు మొదటి సమావేశం హైదరాబాద్‌లో గురువారం జరిగింది. సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత రెడ్డి మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడా విధానం, క్రీడల ప్రోత్సాహం విషయంలో ప్రతిఒక్కరూ హైదరాబాద్ గురించి మాట్లాడుకోవాలనేదే తన లక్ష్యమన్నారు. క్రీడా రంగం ప్రోత్సాహానికి గానూ గతంతో పోల్చితే 16రెట్లు-బడ్జెట్ పెంచామని సీఎం వివరించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు- ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని సీఎం తెలిపారు. క్రీడా రంగం ప్రాధాన్యతను పెంచేందుకు యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు- చేశామన్నారు. హైదరాబాద్‌తో పాటు- తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున స్టేడియాలు, అధునాతనపరికరాలు అందుబాటులో ఉన్నా ఆశించిన స్థాయిలో ఫలితాలులేవని, వాటిని సమగ్రంగా సద్వినియోగం చేసుకోవడం తో పాటు క్రీడా రంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు బోర్డు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సీఎం కోరారు. క్రీడా రంగం అభివృద్ధికి నిధులు, నిపుణులు, నిర్వహణ అవసరమైనందునే బోర్డులో ప్రముఖ కార్పొరేట్లు-, క్రీడాకారులు, క్రీడా నిర్వాహకులకు చోటు- కల్పించామని సీఎం తెలిపారు.

# అల్పపీడనంతో అతలాకుతలం

(మొదటి పేజి (తరువాయి)

కల్వర్లు, రోడ్లు తెగాయి. ముఖ్యంగా కామారెడ్డి, మెదక్ జిల్లాలు భారీ వర్షాలతో ఉక్కిరిబిక్కిరి అయ్యాయి. తెలంగాణలోని పలు ప్రాంతాల్లోనూ అత్యంత భారీ వర్షాలు కురిశాయి. భారీ వర్షాల నేపథ్యంలో కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. కామారెడ్డి జిల్లాలో కురిసిన భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. వాగులు, వంకలు పొంగిపొర్లాయి. పంట పొలాలు, నివాస ప్రాంతాలు చెరువులను తలపించాయి. దాదాపు పంటలన్నీ దెబ్బతిన్నాయి. కామారెడ్డి -భిక్కనూర్ మార్గంలో రైలు పట్టాల కింద వరద పోటెత్తడంతో భారీ గండిపడింది. దీంతో అధికారులు రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో వాగు పొంగడంతో కార్లు వరద ప్రవాహంలో కొట్టు-కుపోయాయి. హౌసింగ్ బోర్డు కాలనీలో ఇళ్లలోకి నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కామారెడ్డి, మెదక్ జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో గురువారం ప్రభుత్వ, ప్రైవేటు- విద్యాసంస్థలకు అధికారులు సెలవులు ప్రకటించారు. మెదక్, నిర్మల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- వాతావరణశాఖ పేర్కొంది. భారీ వర్షాలు, వరదల ప్రభావిత ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించ నున్నారు. మరోవైపు భారీ వర్షాల దృష్ట్యా తెలంగాణ వర్సిటీ- పరిధిలో పరీక్షలు వాయిదా పడ్డాయి. శుక్రవారం యథాతథంగా పరీక్షలు నిర్వహించనున్నట్లు- వీసీ యాదగిరిరావు పేర్కొన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికంగా వరద రావడంతో పోచారం ప్రాజెక్టు కట్ట కోతకు గురి అయింది. బుధవారం రాత్రి వరద నీరు అధికంగా రావడంతో అలుగు సమీపంలో కట్ట కోతకు గురి అయిందని నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు.

దానితో ప్రాజెక్టుకు ఎలాంటి ప్రమాదం లేదని నీటిపారుదల శాఖ డీఈ వెంకటేశ్వర్లు చెప్పారు. కోతకు గురైన ప్రాంతంలో ఇసుక బస్తాలను వేయిస్తామని పేర్కొన్నారు. దోమకొండ మండలం సంగమేశ్వర్ ఎడ్లకట్ట వాగు సమీపంలో వరదలో చిక్కుకొని కారుతో సహా తండ్రీకొడుకులు వాగులో కొట్టుకుపోయారు.

దోమకొండకు చెందిన ఆర్ఎంపీ డాక్టర్ మేక చిన్న హరిశంకర్, ఆయన కుమారుడు మహేశ్ తమ కారులో.. గోడకూలి మృత్యువాత పడ్డ తన మేనల్లుడి అంత్యక్రియల కోసం వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. కారుపై కూర్చొని సాయం చేయాలంటూ సైగలు, అరుపులు చేశారు. ఇది గమనించిన సంగమేశ్వర్ గ్రామస్థులు జేసీబీ సాయంతో కాపాడేందుకు ప్రయత్నించారు. కానీ సాధ్యం కాలేదు. ప్రవాహంలో కొట్టు-కుపోతూ చివరకు చెట్టు-ను పట్టు-కొని అలాగే ఉండిపోయారు. దాదాపు 9 గంటల నరకయాతన అనుభవించిన అనంతరం వరద ఉధృతి తగ్గడంతో వ్యవసాయ భూముల నుంచి పాక్కుంటూ బయటకు వచ్చారు. వారు సురక్షితంగా బయటపడటంతో గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు. కామారెడ్డి- ఎల్లారెడ్డి మార్గంలో లక్ష్మాపూర్ గ్రామం వద్ద రోడ్డు కోతకు గురైంది. రాజంపేట మండల కేంద్రంలో వర్షానికి గోడ కూలి యువ వైద్యుడు మృతి చెందాడు. రాజంపేటకు చెందిన వినయ్ (28) గుండారం పల్లె దవాఖానాలో వైద్యుడిగా పని చేస్తున్నారు. భారీ వర్షానికి రాజంపేటలోని దేవుని చెరువు కట్ట తెగి వినయ్ ఇంట్లోకి వరద నీరు చేరింది. నీటిని బయటకు మళ్లించేందుకు గడ్డపారతో గోడకు రంధ్రం చేస్తుండగా ప్రమాదవశాత్తూ గోడ కూలి మీద పడటంతో వైద్యుడు వినయ్ అక్కడిక్కడే మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. రాజంపేట మండలంలోని 3 తండాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. బీబీపేట మండలంలో 9 మంది యువకులు చెరువు కట్టపై ఇరుక్కు పోయారు.

## ఉల్లి కొరత రాకుండా ముందే జాగ్రత్తలు



అమరావతి,ఆగస్టు 28

):రైతుల నుంచి క్వింటాకు రూ.1200 చొప్పున ఉల్లిని కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఉల్లికి రేటు వచ్చే వరకూ కమ్యూనిటీ- హాళ్లల్లో నిల్వ చేయడానికి రైతులకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గనిర్దేశం చేశారు. వచ్చే పది రోజుల్లో ఐదువేల మెట్రిక్ టన్నుల ఉల్లి పంట వస్తుందని అధికారులు వివరించారు. కొనుగోలు చేసి ఆరబెట్టిన ఉల్లిని రైతు బజార్లల్లో విక్రయించేలా చర్యలు చేపట్టాలని దిశానిర్దేశర చేశారు. తక్షణం ఉల్లిని కొనుగోలు చేసి రైతులకు నష్టం రాకుండా చూడాలని ఆదేశించారు. అన్ని పంటల ధరల స్థిరీకరణ కోసం వేర్ హౌసింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు. రైతుబజార్ల సంఖ్యను పెంచటంతో పాటు- ఆధునీకి కరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశర చేశారు సీఎం చంద్రబాబు. మరోవైపు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో పలు కీలక అశాలపై చర్చిం చారు. ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలకు ప్రోత్సాహకాల ప్రతి పాదనలు, పరిశ్రమల కోసం ఏపీఐఐసీ ప్రతిపా దనలు, ప్రైవేటు- పార్కులు, ఎంఎస్ఎంఈ పార్కులు ప్రతిపాదనలపై సీఎం చంద్రబాబు చర్చించారు. ప్రైవేటు మెగా ఇండస్ట్రియల్ పార్కులు, టూరిజం శాఖ ప్రతిపా దనలు, విద్యుత్ శాఖ ప్రతిపాదనలపై మాట్లాడారు. ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ శాఖ ప్రతిపాదనలకు పెట్టుబడుల ప్రోత్సాహక మండలిలో చర్చించి ఆమోదం తెలిపామని అన్నారు. ఎస్ఐపీబీ ప్రతిపాదనలకు ఆమోదం తెలపడం ద్వారా రూ. 53,922 కోట్ల పెట్టుబడులతో 83,437 మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశాలు ఉన్నాయని వివరించారు.

## గోదావరి జలాల తరలింపులో శ్రీపాద కీలకం

(మొదటి పేజి (తరువాయి)

అనంతరం శ్రీపాద ఎల్లంల్లిని పరిశీలించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద వరద ప్రవాహాన్ని పరిశీలించిన అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. స్ట్రాటజిక్ లోకేషన్‌తో కట్టిన ప్రాజెక్టు శ్రీపాద ఎల్లంపల్లి అని.. కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా ఉందన్నారు. నిపుణులు కట్టిన ప్రాజెక్టు కాబట్టే ఎల్లంపల్లి దశాబ్దాలుగా నిలబడిందని పేర్కొన్నారు. మేడిగడ్డ పనికిరాకుండా పోయింది. మేడిగడ్డ రిపేరు చేయకుండా.. అన్నారం, సుందిళ్లలో నీరు నిల్వ చేయొచ్చు కదా? అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సీఎం సమాధానమిచ్చారు. అతి తెలివితేటలతో మామ, అల్లుడు .. ఒకరు స్వాతి ముత్యం, మరొకరు ఆణిముత్యం అనుకుంటారు. మేడారం, అన్నారం, సుందిళ్ల.. మూడు బ్యారేజీలు ఒకే రకమైన సాంకేతిక నైపుణ్యంతో నిర్మించారు. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి అన్నారంలో పోయాలి, అక్కడి నుంచి సుందిళ్ల, శ్రీపాద ఎల్లంపల్లిలో పోయాలి. 3 బ్యారేజీల డిజైన్‌లో, నిర్మాణంలో, నిర్వహణలో లోపం ఉంది. ఏదైనా ప్రమాదం జరిగేతే గ్రామాలకు గ్రామాలు తుడిచిపెట్టుకుపోతాయి. మేం.. 80వేల పుస్తకాలు చదవలేదు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావిని సలహా అడుగుతున్నాం ఏం చేద్దామని. మేడిగడ్డ విషయంలో సాంకేతిక కమిటీ-సూచనల ప్రకారం వెళ్తాం. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తాం అని సీఎం స్పష్టం చేశారు. వరద పరిస్థితిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్న సీఎం.. పలు సూచనలు చేశారు.

## భారీ వర్షాలతో పలుచోట్ల రోడ్లకు గండ్లు

హైదరాబాద్,ఆగస్ట్28

భారీ వర్షాలతో పలుచోట్ల రోడ్లకు గండ్లు పడ్డందున, రోడ్లు దెబ్బతిన్న ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, తక్షణ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశించచారు. రాష్ట్ర వ్యాప్తంగా అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆర్ అండ్ బి అధికారులను అలెర్ట్ గా ఉండాలని ఆదేశించారు. గురువారం నాడు ఆర్ అండ్ బి అధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో క్షేత్ర స్థాయి పరిస్థితులను ఆర్ అండ్ బి శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి, సిరిసిల్ల, నిర్మల్ జిల్లాల్లో పరిస్థితులపై సమీక్షించిన మంత్రి, కాజ్ వే లు, కల్వర్టులు, బ్రిడ్జిలు, కోతకు గురైన రోడ్ల వివరాలు అధికారులను అడిగితెలు సుకున్నారు. కామారెడ్డి, నిర్మల్ వద్ద వరద ప్రవాహానికి కఐ 44 పై రాకపోకలకు ఏర్పడిన అంతరాయం, ట్రాఫిక్ క్లియరెన్స్ పై మంత్రి ఆరా తీసి.. నేషనల్, స్టేట్ హైవేల స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు.

## కాకతీయ పరిధలో పరీక్షలు వాయిదా

వరంగల్,ఆగస్టు 28

పలు జిల్లాల్లో ఇప్పటికే పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో ఆగస్టు 28, 29 తేదీల్లో జరగాల్సిన డిగ్రీ, పీజీ పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు- రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రాజేందర్ ప్రకటించారు. వర్షాల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని, మిగిలిన పరీక్షలు షెడ్యూల్ ప్రకారం యథావిధిగా కొనసాగుతాయని తెలిపారు. వాయిదా వేసిన పరీక్షల కొత్త తేదీలను త్వరలో ప్రకటిస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా, కరీంనగర్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో గురువారం జరగాల్సిన బీఎడ్, ఎంఎడ్ పరీక్షలు కూడా వాయిదా పడ్డాయి. వర్షాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నామని అధికారులు వెల్లడించారు. మిగతా పరీక్షలు యథావిధిగా జరుగుతాయని స్పష్టంచేశారు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మోడల్ స్కూల్స్‌లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం స్పాట్ అడ్మిషన్లు చేపట్టనున్నట్లు- పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరానికి ఆరు నుంచి పదో తరగతి వరకు అడ్మిషన్ల కోసం ప్రవేశ పరీక్షలు నిర్వహించినా, ఇంకా సుమారు 48,630 సీట్లు- ఖాళీగా ఉన్నట్లు- గుర్తించామని ఆయన వెల్లడించారు.

### భారీ వర్షాలపై ప్రభుత్వం అప్రమత్తం

హైదరాబాద్,

హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. పురాతన ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎం అధికారులను ఆదేశించారు. వినాయక మండపాల సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లతో భక్తులకు ప్రమాదం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాన్స్ కో సిబ్బందిని ఆదేశించారు. హైదరాబాద్‌లో హైడ్రా, జీహెచ్ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక, పోలీసు సిబ్బంది సమన్వయం చేసుకుంటూ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎం పేర్కొన్నారు. నదులు, వాగులపై ఉన్న లోతట్టు- కాజ్‌వేలు, కల్వర్టులపై నుంచి నీటి ప్రవాహాలు ఉంటే అక్కడ రాకపోకలు నిషేధించాలని సీఎం ఆదేశించారు. చెరువులు, కుంటలకు గండి పడే ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.

INB TIMES
తెలుగు దినపత్రిక Telugu Daily News Pape



# పెద్దరికం సాధించాలి !

తిరుమల,ఆగస్ట్28
సంతరించుకొన్న వయసును, పరిణతిని సాధించిన మనసును- కాగి చల్లారిన పాలతో పోల్చి చెబుతారు. నిప్పు సెగకు తట్టుకొని, పెళపెళ మరిగి నెమ్మదిగా చల్లారిన పాలపై మీగడ చిక్కగా పేరుకొంటుంది. అలాగే జీవితంలోని ఆటుపోట్లకు ఎదురీది, ఎన్నో అపజయాలను ఎదుర్కొని సాధించిన అమూల్యమైన అనుభవం వయసుపై దట్టంగా పేరుకొంటుంది. ఎదురుదెబ్బలు తిన్న వయసే పెద్దరికాన్ని సంతరించుకొంటుంది. దాన్ని 'గడితేరడం' అంటారు. అది అందరి విషయంలో జరగదు. కొందరినే పెద్దరికం వరిస్తుంది. తక్కినవారిని ముసలితనం ఆవరిస్తుంది. పెద్దరికం మ్లలెపొదలపై ఆరేసిన పట్టుబట్ట లాంటిది. దులిపితే చాలు, పరిమళం గుప్పుమంటుంది. వారిని కదిపితే చాలు, అనుభవం అబ్బురపరుస్తుంది. మరిగి మరిగి చల్లారిన పాల మాదిరే ఏళ్ల తరబడి మనసు కోపతాపాలతో కుతకుత ఉడికి, క్రమంగా అన్నిరకాల భావోద్వేగాలు చల్లారి, ప్రశాంతంగా చిక్కబడుతుంది. జీవనయానాన్ని ముగించేలోగా వృద్ధులందరూ ఆ తరహా పరిణతిని సాధించి తీరాలి. లేకుంటే ప్రయాణం చివరి భాగంలో చీకాకులు తప్పవు. మరగకాగిన పాలకు మజ్జిగచుక్క తోడయితే అది కమ్మని పెరుగవుతుంది. ఉప్పురాయి తగిలిస్తే విరిగిపోతాయి.

## రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా వినాయకచవితి

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రేవంత్ దంపతులు



హైదరాబాద్,ఆగస్టు 28
వినాయక చవితి పర్వదినం రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. వర్షాల కారణంగా మంటపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అయినా ప్రజలు ఉత్సాహంగా పూజల్లో పాల్గొన్నారు. ఎక్కడ చూసినా సందడి కనిపించింది. ఈ సందర్భంగా... జూబ్లీహిల్స్ నివాసంలో కుటుంబ సమేతంగా గణపతి పూజ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. వినాయక చవితి సందర్భంగా సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు పూజలు నిర్వహించారు.. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ, విఘ్నేశ్వరునీ ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు పాడి పంటలతో సుభిక్షంగా ఉండేలా చూడాలని ప్రార్థించనన్నారు.
పర్యావ రణాన్ని పరిరక్షించేందుకు అందరూ మట్టి గణపతులను పూజించాలని సూచించారు. క్ష తో తరుచేసిన విగ్రహాల వలన చెరువులు, జల వనరులు కలుషితం అవుతాయని, వాటిని కాపాడేందుకు మట్టి వినాయకులను నిమజ్జనం చేయాలి అని ఆయన సూచించారు. పది రోజుల పాటు- జరిగే ఈ ఉత్సవాలలో అందరు భక్తి శ్రద్ధలతో పాల్గోని ఘణంగా జరుపుకోవలని ఆయన కోరారు.

## భారీ వర్షాలపై పార్టీ శ్రేణులకు కేసీఆర్ ఆదేశం

### సహాయక కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచన



హైదరాబాద్,ఆగస్ట్28
రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జనజీవనం అస్తవ్యస్తం కావడం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, వరంగల్ నుంచి ఖమ్మం దాకా పలు జిల్లాల్లో వరదలతో నివాసాలు నీట మునిగి, రోడ్లు తెగిపోయి రవాణా వ్యవస్థ అతలాకుతలమై, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావడం పట్ల కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వరద ప్రభావిత జిల్లాలకు చెందిన పార్టీ ముఖ్యనేతలకు అధినేత ఫోన్లు చేసి ఈ మేరకు అప్రమత్తం చేశారు.
వరద బాధిత ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ వంతుగా సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ దిశగా పార్టీ శ్రేణులను అప్రమత్తం చేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అధినేత కేసీఆర్ సూచించారు.

## వరదల్లో చిక్కుకున్న ఐదుగురిని కాపాడిన ఆర్మీ

కరీంనగర్,ఆగస్ట్28సిరిసిల్ల జిల్లాలో వరదలో చిక్కుకున్న ఐదుగురిని ఆర్మీ సిబ్బంది రక్షించారు. గంభీరావుపేట మండలం నర్మాల వద్ద ఎగువ మానేరు ప్రాజెక్టుకు అవతలివైపు పశువులను మేపేందుకు బుధవారం ఐదుగురు వ్యక్తులు వెళ్లారు. ఒక్కసారిగా వరద రావడంతో వారంతా అక్కడే చిక్కుకున్నారు. విషయం తెలుసుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ తక్షణమే స్పందించారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో మాట్లాడి రెండు హెలికాప్టర్లను తెప్పించారు.
ఈక్రమంలో వరదలో చిక్కుకున్న వారిని గురువారం ఆర్మీ అధికారులు రెండు హెలికాప్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతానికి తరలించారు. సహాయక చర్యలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు.

## ఖమ్మంలో పొంగుతున్న వాగులు



ఖమ్మం,ఆగస్టు 28
ఖమ్మం జిల్లా కొణిజర్లలో భారీ వర్షం కురిసింది. ఈ ప్రభావంతో పగిడేరు, నిమ్మవాగు, జన్నారం ఏరు, రాళ్లవాగు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కొణిజర్ల, మల్లుపల్లి మధ్య రోడ్డు పైనుంచి పగిడేరు ప్రవహిస్తుండటంతో కొణిజర్ల, ఏన్కూరు మండలాల రాకపోకలు నిలిచిపోయాయి. కొణిజర్ల, పెద్దమునగాల, పెద్దగోపతి, గుబ్బగుర్తి చెరువులు అలుగు పారుతున్నాయి. వాగుల ఉధృతితో ఆ పరిసర ప్రాంతాల్లోని పంటలు నీట మునిగాయి. తీవ్రంగా నష్టపోయినట్లు- రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొణిజర్ల మండలంలో 120 మిల్లీమీటర్ల వర్షం కురిసినట్లు- అధికారులు వెల్లడించారు.

## పలురైళ్లు రద్దు..పలు దారిమళ్లింపు

హైదరాబాద్,ఆగస్టు 28 తెలంగాణలో భారీ వర్షాల నేపథ్యంలో పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసింది. దీంతో పాటు- కొన్ని రైళ్లు దారి మళ్లించినట్లు-, మరికొన్నింటిని పాక్షికంగా రద్దు చేసినట్లు- దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో శ్రీధర్ తెలిపారు. 36 రైళ్లు రద్దు, 25 రైళ్లు దారి మళ్లింపు, 14 రైళ్లను పాక్షిక్షంగా రద్దు చేసినట్లు- ఆయన వివరించారు. కామారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. పలుచోట్ల రైలు మార్గంలో వరద నీరు ముంచెత్తింది. దీంతో రైల్వే శాఖ ఈ నిర్ణయం తీసుకుంది.

## కామారెడ్డి జిల్లాలో పలు రోడ్లు ధ్వంసం



కామారెడ్డి,ఆగస్టు 28
కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. కుంభవృష్టి ధాటికి పలుచోట్ల జనజీవనం స్తంభించిపోయింది. చాలా ప్రాంతాల్లో రోడ్లు ధ్వంసమయ్యాయి. బీబీపేట నుంచి కామారెడ్డి వెళ్లే మార్గంలో వరద నీటి దాటికి వంతెన కొట్టుకుపోయింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు క్యాసంపల్లి శివారులో వరద తీవ్రతకు జాతీయ రహదారి బైపాస్ రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడ్డాయి. దీంతో నిజామాబాద్ వైపు వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. క్యాసంపల్లి శివారులో హైవేపై ఏర్పడిన గుంత కారణంగా రోడ్డు ధ్వంసమైంది. మెదక్-బోధన్ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. పోచారం జలాశయానికి భారీగా వరద పో-టె-త్తడంతో మెదక్, బోధన్ ప్రధాన రహదారిపై హై లెవల్ వంతెన కొట్టు-కుపోయింది. దీంతో ఈ మార్గంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఇరువైపులా వాహనాలు రాకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. మరో మార్గం నుంచి వాహనాలు ప్రయాణించే విధంగా అధికారులు ఏర్పాట్లు- చేశారు.

## నిండుకుండలా మానేరు జలాశయం

కరీంనగర్,ఆగస్టు 28
ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మెదక్, కామారెడ్డి జిల్లాల్లో కురుస్తున్న వర్షాలతో మానేరు వాగు ఉగ్రరూపం దాల్చింది. రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. నర్మాల వద్ద ఎగువ మానేరు జలాశయం నిండుకుండను తలపిస్తోంది. దీంతో దిగువకు వరద నీటిని విడుదల చేశారు. మరోవైపు మిడ్ మానేరులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. మధ్య మానేరు 17 గేట్ల నుంచి 33 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

## వాగు అవతల చిక్కుకున్న పశువుల కాపరి

### వరద ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్

నిర్మల్,ఆగస్ట్28
నిర్మల్ జిల్లా లక్ష్మణచందా మండలం మునిపెల్లి గ్రామంలో వాగు ప్రవాహం అవతలి వైపు చిక్కుకుపోయిన పశువుల కాపరిని ఎట్టి పరిస్థితుల్లో తీసుకువస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం సంఘటన ప్రదేశాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఎన్డిఆర్, ఎస్ఎస్డిఆర్ఎఫ్, గ్రామానికి చెందిన గజ ఈతగాళ్లతో మాట్లాడి పశువుల కాపరిని సురక్షితంగా వెనక్కు తీసుకురావడానికి గల సాధ్యాసాధ్యాలను వారితో చర్చించారు. ఎట్టి పరిస్థితుల్లో సురక్షితంగా వెనక్కి తీసుకొస్తామని అన్నారు. పోలీసు సిబ్బంది నిరంతరం వరద ప్రవాహాన్ని పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు. ఈ ఘటన ప్రదేశంలో కలెక్టర్ తో పాటు- జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, అదనపు ఎస్పి రాజేష్ మీనా, ఆర్డిఓ రత్నకళ్యాణి తదితరులు ఉన్నారు.

## బుడమేరకు ప్రమాదం లేదు: కలెక్టర్



విజయవాడ,ఆగస్టు 28
ఎన్టీఆర్ జిల్లాలో వరద పరిస్థితిపై హోంమంత్రి అనిత, ఇతర ఉన్నతాధికారులు ఆరా తీసినట్లు- కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. బుడమేరు వద్ద వరద ఏమీ లేదని.. 3 వేల క్యూసెక్కుల నీరు వస్తోందని తెలిపారు. పరిస్థితి అంతా నియంత్రణలోనే ఉందన్నారు. ప్రజలు భయపడాల్సిన పనిలేదని కలెక్టర్ తెలిపారు. పోతుల వాగు, నల్ల వాగు వద్ద నీరు ఉధృతంగా ప్రవహిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఖమ్మం, వరంగల్‌లో కురుస్తున్న వర్షాలతో మున్నేరుకు వరద నీటి ప్రవాహం వస్తోంది. దీనివల్ల ఏపీలో ఇబ్బందికర పరిస్థితి లేదు. ప్రకాశం బ్యారేజీ వద్ద మరో గంటలో మొదటి ప్రమాద హెచ్చరికతో 95 గ్రామాలపై ప్రభావం పడుతుంది. వాళ్లకు పునరావాస కేంద్రాలు ఇప్పటికే ఏర్పాటు- చేశాం. కొండ ప్రాంతంలో ఉన్న వారు పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలి. పల్లె నుంచి పట్నం వరకు యంత్రాంగం అప్రమత్తంగా ఉందని లక్ష్మీశ తెలిపారు.

## ప్రకాశం బ్యారేజి వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక



విజయవాడ,ఆగస్టు 28
ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. దీంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు- ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ప్రకాశం బ్యారేజీ వద్ద ఇన్ ఎ÷-లో, ఔట్ ఎ÷-లో ప్రస్తుతం 4.05 లక్షల క్యూసెక్కులుగా ఉంది. వర్షాల నేపథ్యంలో కృష్ణా, గోదావరి, తుంగభద్ర నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని సూచించారు.

## వరద ముంచెత్తడంతో గ్రామాలు ఖాళీ

### సురక్షిత ప్రాంతాలకు తరలిన ప్రజలు



కామారెడ్డి,ఆగస్ట్28
భారీ వర్షాల కారణంగా కామారెడ్డి జిల్లాలోని పలు గ్రామాలను వరద ముంచెత్తుతోంది. ఈక్రమంలో డోంగ్లి మండలంలోని సిర్పూర్, హాసన్ టాక్లి, పెద్దటాక్లి గ్రామాల్లోని ప్రజలు ఇళ్లు ఖాళీ చేసి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. పొరుగు గ్రామాల్లోని తమ బంధువుల ఇళ్లలో తలదాచుకుంటున్నారు. చిన్నారులు, వృద్ధులు మద్నూర్ మండలంలోని మిర్జాపూర్ (సలాబత్ పూర్) ఆంజనేయస్వామి ఆలయంలో తలదాచుకున్నారు. పెద్ద టాక్లీలోని కొన్ని కుటు-ంబాలు డోంగ్లి మండల కేంద్రానికి వెళ్లాయి. సిర్పూర్‌లో 246, పెద్దటాక్లిలో 190, హాసన్ టాక్లిలో 120 కుటు-ంబాల వారు తమ ఇళ్లకు తాళాలు వేశారు.
పిట్లం మండలం కుర్తి గ్రామం పూర్తిగా జల దిగ్బంధంలో చిక్కుకుంది. నియోజక వర్గంలోని నిజాంసాగర్, కౌలాస్ నాలా జలాశయాల గేట్లు- ఎత్తి వరద నీటిని దిగువ మంజీరాలోకి విడుదల చేస్తున్నారు. దీంతో ముంపు గ్రామాల ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.
జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు బాధితులకు పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు- చేయాలని అధికారులను కోరారు. ఇళ్లు వదిలి ఆలయాల్లో తలదాచుకున్న వాళ్లతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## హైదరాబాద్, ఆదిలాబాద్ మధ్య రాకపోకలకు అంతరాయం

### జాతాయ రహదారులు దెబ్బ తినడంతో పలు సూచనలు

నిర్మల్ఆగస్ట్28
తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న వాహనదారుల కోసం నిర్మల్ జిల్లా పోలీసులు ప్రత్యేక సూచనలు చేశారు. కొన్ని ప్రాంతాల్లో భారీ వరద నీటి కారణంగా రహదారుల ఘోరంగా దెబ్బతినడంతో వాహనదారులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నిర్మల్ సమీపంలోని కొండాపూర్ బ్రిడ్జి వరకు వచ్చిన తర్వాత అక్కడ నుంచి వాహనదారులు గమ్యం చేరుకునేందుకు ఏ వైపుగా ప్రయాణించాలో
రూట్ మ్యాప్ విడుదల చేశారు.ఆదిలాబాద్ నుంచి వాహనదారులు కొండాపూర్ బ్రిడ్జి చేరుకున్న తర్వాత అక్కడ నుంచి ఎడమవైపుకు మళ్లి డైవర్షన్ మార్గాన్ని ఎంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ మార్గంలో వాహనదారులు మామడ, ఖానాపూర్‌మెట్, జగిత్యాల, కరీంనగర్ మీదుగా హైదరాబాద్‌కు చేరుకోవచ్చని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు.

## పాడి రైతుల ఆర్థిక అభివృద్ధికి సంఘం డైరీ కృషి



ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల రూరల్ ప్రతినిధి ఆగష్టు 28.
పాడి రైతుల ఆర్థిక అభివృద్ధికి సంఘం డైరీ కృషి చేస్తుందని, గురజాల సంఘం డైరీ డైరెక్టర్ పి. శ్రీనివాసరావు అన్నారు. గురువారం మాచర్ల మండలంలోని గన్నవరం గ్రామంలో 2024- 2025 సంవత్సరానికి పాడి రైతులకు బట్వాడ మొత్తం రు 1,78,50,795 గాను 11,60, 301 రూపాయల బోనస్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డైరీ మేనేజర్ పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ, పాడి పరిశ్రమ అభివృద్ధికి సంగం డైరీ ఎంతో కృషి చేస్తుందని, అందులో భాగంగా ప్రతి సంవత్సరం పాడి రైతులకు ప్రతి వంద రూపాయల పాల ఉత్పత్తికి 6.5 రూపాయల బోనస్ పంపిణీ చేస్తున్నామన్నారు. అలానే పశువులకు సంబంధించిన బలం మందులు, దాన కట్టలు, గడ్డి విత్తనాలు లాంటివి వారికి సబ్సిడీపై అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శివరామకృష్ణ, పశువైద్యులు డాక్టర్ రవితేజ, సూపర్వైజర్ శివ, మట్టారెడ్డి, కందులరామకృష్ణ రెడ్డి, పాడి రైతులు పాల్గొన్నారు.

## నేడు కారంపూడి లో జరగబోయే స్త్రీ శక్తి భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి:

### మున్సిపల్ వైస్ చైర్మన్ కలివెల జ్యోతి కిషోర్.



ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల ప్రతినిధి ఆగష్టు 27
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీల్లో, కీలక పథకమైన స్త్రీ శక్తి పథకాన్ని విజయవంతంగా అమలు చేసి, మహిళా మణులందరికీ ఆర్థిక భరోసాను చేకూర్చిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు, నారా లోకేష్ బాబుకు, మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి కృతజ్ఞతలు తెలిపేందుకు మహిళలచే కారంపూడి మండల కేంద్రంలో (శుక్రవారం రోజు) నేడు నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని, మాచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ కలివెల జ్యోతి కిషోర్ కోరారు. ఈ సందర్భంగా గురువారం వైస్ చైర్మన్ జ్యోతి మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలన్నీ 90శాతం అమలయ్యాయని, ఒక ఏడాది కాలంలోనే ప్రజలకు సంతృప్తికరమైన సంక్షేమాన్ని చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అందించిందని వివరించారు. మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి పథకాలను అమలు చేసి, ఆడపడుచుల ఆర్థిక ప్రగతికి చేయూతనందిస్తున్నామని వైస్ చైర్మన్ జ్యోతి అన్నారు. ఈ భారీ బహిరంగ సభకు మాచర్ల నియోజకవర్గంలోని అన్నీ మండలాల నుంచి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, మాచర్ల పురపాలక సంఘ వైస్ చైర్మన్ కలివెల జ్యోతి కిషోర్ పిలుపునిచ్చారు.

## బాల్య వివాహాలు ముందస్తు గర్భధారణ వాటి దుష్ప్రభావాలపై న్యాయ అవగాహన సదస్సు




ఐ ఎన్ బి టైమ్స్ రెంటచింతల ప్రతినిధి ఆగష్టు 28: జాతీయ మరియు రాష్ట్ర సేవా సంస్థల ఆదేశాల మేరకు గురజాల మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ శ్రీమతి గంటా ప్రియదర్శిని గారి సూచనల మేరకు వారి ఆధ్వర్యంలో రెంటచింతల గ్రామం రేగుల మాన్యంలో బాల్య వివాహాలు ముందస్తు గర్భధారణ వాటి దుష్ప్రభావాలపై న్యాయ అవగాహన సదస్సు జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీ వై శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ చిన్న వయసులో పిల్లలకు పెళ్లిళ్లు చేయడం కంటే వారిని చదివించడం ద్వారా వారికి మంచి భవిష్యత్తు కలుగజేయవచ్చునని వివరించారు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోట శ్రీనివాసరావు పోక్సో చట్టం గురించి వివరించారు జనరల్ సెక్రటరీ శ్రీ కే చలమరాజు గారు ఎస్సీ ఎస్టీ ఆక్ట్ గురించి వివరించారు పానెల్ లాయర జానీ భాష బాల్య వివాహ చట్టం గురించి వివరించారు మెడికల్ ఆఫీసర్ కృష్ణా రెడ్డి గారు మాట్లాడుతూ చిన్న వయసులో గర్భధారణ వల్ల తల్లులకు రక్తహీనత కలుగుతుందని అలాగే పుట్టిన పిల్లలు శారీరక మానసిక వైకల్యాలతో పుట్టే అవకాశం ఉందని తెలియజేశారు మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ శివనాగేశ్వరరావు మాట్లాడుతూ పిల్లలందరినీ తప్పనిసరిగా బడికి పంపించవలసినదిగా కోరారు సిడిపిఓ సూపర్వైజర్ జ్యోతి మాట్లాడుతూ బాల్య వివాహాలు జరుగుతున్నప్పుడు వారికి సమాచారం అందించినట్లయితే వివాహాన్ని నిలుపుదల చేస్తామని తెలియజేశారు అలాగే ప్రభుత్వ పథకాలు వారికి అందవు అని తెలియజేశారుఈ కార్యక్రమంలో న్యాయవాదులు కే ప్రభుదాసు మణిదీప్ అనిల్ కుమార్ కనకరాజు తదితరులు మరియు వైద్య శాఖ సిబ్బంది అంగన్వాడి వర్కర్లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# కాకాణి ఖబడ్దార్ కావలిలో మరోసారి అడుగుపెట్టి చూడులి

**కావలిలో మరోసారి అడుగుపెట్టి చూడు సిగ్గులేకుండా ప్రతాప్ కు మద్దతు ఇస్తావా ప్రతాప్ నువ్వు కూడా జైలుకు పోవడం తథ్యం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి**



ఐ ఎన్ బి న్యూస్ నెల్లూరు, కావలి ఆగస్టు 28 : మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కావలికి వచ్చి అత్యంత అవినీతిపరుడు ప్రతాప్ కుమార్ రెడ్డి ఇంటిలో కూర్చొని సిగ్గు లేకుండా తనపై ఆరో పణలు చేశారని మరోసారి కాకాణి కావలి లో అడుగుపెడితే కాకాణి కి కూడా తమ తడాఖా చూపిస్తామని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హెచ్చరించారు. నగరంలోని విపి ఆర్ విల్లాస్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాకాణి గోవర్ధన్ రెడ్డి పై తీవ్రంగా మండి పడ్డారు. ఖబడ్దార్ కాకాణి అంటూ తనపై ఆరోపణలు చేసి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఇంకోసారి కావలిలో అడుగుపెట్టి చూడు అని నిహెచ్చరించారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి కావలి ప్రజలు ఇచ్చిన తీర్పును అవమానించారని తెలిపారు. 2007లో కావ్య కృష్ణారెడ్డి ఎవరికీ తెలియని రోజుల్లో అన్నవరంలో తాను, తన కుటుంబ సభ్యులు అన్ని అనుమతులతో చిన్న కుటీర పరిశ్రమలో బాగం గా క్వారీని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. తనకు కావ లినియోజకవర్గం నుండి టిడిపి టికెట్ ఇచ్చిన క్రమంలో టీడీపీ పార్టీకి కోటి రూపాయలు చందా ఇచ్చానని తనపై వైకాపా నాయకులు తప్పుడు ప్రచారం చేసి తనను రాజకీయంగా అంతం చేసేందుకు పలు కుట్రలు పన్నారని ఆరోపించారు. తమక్వారీపై తప్పుడు ఆరోపణలు చేసి ఇతర జిల్లాల మైనింగ్ అధికారులతో దాడులు చేయించి అధికారాన్ని అడ్డు పెట్టుకొని అక్రమంగా తమ క్వారీ పై భారీగా పెనాల్టీలు వేయించారని తెలిపారు. ఆనాడు మాట్లాడుతున్న ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి
రూ.143కోట్లు పెనాల్టీ వేయించారని, దానిపై తాము హైకోర్టుకు వెళ్లడంతో న్యాయస్థానం వాస్తవాలు పరిశీలించి ఛీవాట్లు పె ట్టడంతో తిరిగి వైకాపా ప్రభుత్వంలోనే తమ క్వారీకి అన్ని అను మతులు మంజూరు చేసిన విషయం ముందుగా కాకాణి తెలు సుకోవాలన్నారు. ఇద్దరు రౌడీషీటర్లును కత్తులతో క్వారీలోకి పంపి డ్రోన్ కెమారాలతో చిత్రీకరించేందుకు ప్రయత్నించార న్నారు. తాను అడొస్తే హతమార్చమని ప్రతాప్ రెడ్డి రౌడీ షీటర్లకి ప్రతిరెండునిమాషాలకి ఒకసారి ఫోన్ చెప్పినట్లు తన వద్ద ఆధారా లు ఉన్నాయని ఆరోపించారు. అంతకంటే ముందుగా కావలి కి వస్తే ప్రతాప్ రెడ్డి చేసిన అక్ర మాలు, భూ ఆక్రమణలు, అవినీతిని కాకాణికి చూపించేందుకు తాను సిద్ధ ంగా ఉన్నానన్నారు. ప్రతాప్ రెడ్డి విద్యాసంస్థల ఆవరణలో మద్యాన్ని దంపింగ్ చేసి ఉన్నారని ఆరోపించారు. 2021 లో సుభాని అనే వ్యక్తి షేర్ మార్కెట్ పేరుతో వ్యాపారం స్టార్ట్ చేశారని, ప్రతాప్ రెడ్డి నివాసంకి కూత వేటు దూరంలో ఆఫీస్ ఏర్పాటు చేస్తే ప్రతాప్రెడ్డి అనుచరులు, పోలీసులు దానిని ప్రారంభించారన్నారు. త్వరలో ప్రతాప్ జైలుకు పో వడం తథ్యమని, అలాంటి అవినీతిపరుడికి మద్దతిస్తే అతనితో పాటు కాకాణి కూడా మరోసారి జైలుకు పోవాల్సి వస్తుందని ఎ మ్మెల్యే కృష్ణారెడ్డి ఘాటుగా హెచ్చరించారు. ఎమ్మెల్సీ చంద్ర శేఖర్ రెడ్డి తన స్థాయి మరిచి మాట్లాడుతున్నారని, సక్రమంగా ఒకమగాడిలా నడవడం కూడా చేతకాని చంద్రశేఖర్ రెడ్డి కూడా విమర్శలు చేయడం చూస్తుంటే హిజ్రాలు కూడా సిగ్గు పడతారని అవహేళన చేశారు. ఈ సమావేశం రవికుమార్ చౌ దరి, పోతుగుంట అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద నేత్రదానానికి ప్రజలు ముందుకు రావాలి

### ' కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ "





ఐ ఎన్ బి టైమ్స్ : తిరుపతి ప్రతినిధి, ఆగస్టు 28
స్వచ్ఛ%శీ%దంగా నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ప్రజలకు పిలుపునిచ్చారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా గురువారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్లో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి జాతీయ నేత్ర దాన పక్షోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేత్రదానానికి సంబంధించిన ప్రతిజ్ఞా పత్రం పై నేత్రదానానికి స్వచ్ఛందంగా అంగీకారం తెలుపుతూ సంతకం చేసి ఎస్వీ మెడికల్ కాలేజ్ మరియు రుయా ఆసుపత్రి నేత్ర విభాగపు అధిపతికి అందించారు. జిల్లా కలెక్టర్ తో పాటు వారి తండ్రి గారి నేత్రాలను సైతం వారి మరణాంతరం అందించేలా ప్రతిజ్ఞా పత్రం పై సంతకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ..నేత్రదానం చేయడం ద్వారా మరో ఇద్దరికి కంటిచూపు లభిస్తుందన్నారు. అందుకనే తాను,తన తండ్రి గారి నేత్రాలను సైతం తమ మరణానంతరం ఐ బ్యాంకుకు అందించేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావడం జరిగిందన్నారు. పోగొట్టుకున్న కంటి చూపును చికిత్స చేయడం ద్వారా తిరిగి పొందవచ్చునని, ఇందుకుగాను దానం చేయబడిన నేత్రం ద్వారా కార్నియా మార్పిడి చేయబడుతుందన్నారు. కావున నేత్రదానానికి సంబంధించి ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వవచ్చునన్నారు. అలాగే నేత్రదానాన్ని కుటుంబం సంప్రదాయంగా చేసుకోవాలని తద్వారా మరో ఇద్దరికి కంటి చూపును అందించే అవకాశాన్ని కల్పించినట్లు అవుతుందని కలెక్టర్ తెలిపారు. ఈనెల 25 వ తేదీ నుండి సెప్టెంబర్ 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న జాతీయ నేత్ర దాన పక్షోత్సవాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని నేత్రదాన విశిష్టతను తెలుసుకుని, తాము నేత్ర దానం చేయడమే కాకుండా తమ తోటి వారిని సైతం మరణానంతరం వారి నేత్రాలను దానం చేసేలా ప్రోత్సహించాలన్నారు.
ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్. బాలకృష్ణ నాయక్, ఎస్.వి.ఆర్.ఆర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాధా, ఎస్వి మెడికల్ కాలేజ్ మరియు రుయా ఆస్పత్రి కంటి విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్. పి ఏ ఎస్ చలపతి రెడ్డి, ఐ బ్యాంక్ టెక్నీషియన్ రమేష్, ఇతర అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణముఖి నదిలో మురిగిన మహిళ మృతదేహం..

**పిఎంకి నాయుడుపేటకు తరలించిన పోలీసులు**

ఐ ఎన్ బి టైమ్స్ : నాయుడుపేట ప్రతినిధి, ఆగస్ట్ 28
స్థానికులా... స్థానికేతరులా?దిశ, నాయుడుపేట
ఇటీవల కాలంలో అత్యధికంగా ఆరు బయట ప్రాంతాల్లో అనుమానాస్పద మహిళా మృతదేహాలు వెలుగులోకి వస్తున్నాయి. గురువారం పెళ్లకూరు మండలంలోని కలవకూరు గ్రామ సమీపంలో ఉన్న స్వర్ణముఖి నదిలో గుర్తించలేని పరిస్థితిలో ఉన్న కుళ్ళిన మృతదేహన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహం స్థానికులది మాత్రం కాదని సమీప గ్రామస్తులు అంటున్నారు. స్థానికేతరులు హత్య చేసి నదిలో వదిలేసారా ! అ త్యాయత్నానికి పాల్పడి, హత్య చేసి ఇసుకలో పూ డ్చారా ? అనే అనుమానాలు కూడా స్థానికుల వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో కూలీ పనుల కోసం ఆ గ్రామానికి సమీపంలో ఉన్న మేనకూరు సెజ్ పరిశ్రమలకు పొరుగు రాష్ట్రాల నుంచి అనేకులు వస్తుంటారు. కలవకూరు గ్రామానికి కాళహస్తి పట్టణం కూడా సమీపంలో ఉంది. ఆ ప్రాంతం వారు ఎవరైనా అయి ఉంటారేమో అని ఆలోనలు వ్యక్తపరుస్తున్నారు.



ఏదేమైనా మహిళ వారం రోజుల క్రితం చనిపోయి ఉంటుందని చర్చించుకుంటున్నారు ఆ మహిళ గుర్తుపట్టలేని స్థితికి చేరింది అనే కోణం ఆలోచిస్తే నీటి తడి తోపాటు ఇసుక పొరల కింద మహిళ శవం గుర్తించలేని రూపురేఖలుగా పూర్తిగా మారి ఉన్నాయి. ఏది ఏమైనా ఇటీవల అనుమానాస్పదంగా చనిపోయిన మృతదేహాలు మహిళలే కావడంతో చర్చనీయాంశం .
పెళ్లకూరు ఎస్ ఐ నాగరాజు సిబ్బందితో సంఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పీఎం నిమిత్తం 108 వాహనంలో నాయుడుపేట ప్రభుత్వాసుపత్రిక తరలించి కేసు నమోదు చేసి చనిపోయిన మృతదేహంపై విచారణ చేపడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# నేడు జరిగే స్త్రీ శక్తి బహిరంగ సభను జయప్రదం చేయండి..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

ఐఎన్ బి టైమ్స్, మాచర్ల ప్రతినిధి , ఆగష్టు 28బీ సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన స్త్రీ శక్తి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి.., అక్కాచెల్లెళ్ళు కి అండగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, నారా లోకేష్ కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలుపుతూ అక్కాచెల్లెమ్మ లతో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లో మండల కేంద్రమైన కారంపూడి లోని ఆర్%ఉ%బి బంగ్లా ఎదురుగా నేడు అనగా 29.8.2025 శుక్రవారం ఉదయం 10.30ని.లకి నిర్వహించే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. నియోజకవర్గం లోని అన్ని మండలాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు తరలివచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.



## వినాయక మండపాలను పరిశీలించిన ట్రైనీ ఉమెన్ ఎస్సై నాగమణి...



ఐ ఎన్ బి టైమ్స్ గోకవరం ప్రతినిధి, ఆగస్టు 28...
వినాయక నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని గోకవరం గ్రామంలో వివిధ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను గురువారం గోకవరం ట్రైనీ ఉమెన్ ఎస్సై నాగమణి పరిశీలించారు.ఈ సందర్భంగా వినాయక ఉత్సవ కమిటీ సభ్యులకు ఆమె పోలీస్ సూచనలు చేశారు. ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ఆనందోత్సాహాలతో కలిసిమెలిసి జరుపుకోవాలని అన్నారు. ప్రభుత్వం సూచించిన నియమ, నిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు.డిజె సౌండ్స్, చట్టవిధమైన కార్యక్రమాలు నిర్వహించకూడదన్నారు. రాత్రి వేళల్లో మండపాల వద్ద కాపలా ఉండే వారి వివరాలు స్థానిక పోలీస్ స్టేషన్ నందు తెలియజేయాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా ట్రైనీ ఉమెన్ ఎస్సై నాగమణి తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఆమె వెంట గోకవరం ఏఎస్ఐ వాసంశెట్టి శ్రీనివాస్ ఉన్నారు...

## మాతా- శిశు సేవల మెరుగుకు చిత్తశుద్ధితో పనిచేయాలి

జిల్లా వైద్యాధికారి బాలకృష్ణ నాయక్"



ఐ ఎన్ బి టైమ్స్ : తిరుపతి ప్రతినిధి, ఆగస్ట్ 28
మహిళ గర్భం దాల్చిన సమయం నుండి ప్రసవం తరువాత పిల్లలకు అన్ని రకాల వ్యాధి నిరోధక టీకాలు అందించే వరకు వైద్యులు, ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎం లు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా వైద్యాధికారి బాలకృష్ణ నాయక్ సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలో వారికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ఏ గర్భవతి, శిశువులు మరణించకూడదని వెల్లడించారు. ఇందుకోసమే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్ సి హెచ్ 2.0,( పునరుత్పత్తి – శిశు ఆరోగ్య సంరక్షణ ) ముఖ్య ఉద్దేశమన్నారు. ఆయా గ్రామీణ, పట్టణ, నగరాల్లో పనిచేస్తున్న వైద్యులు, క్షేత్రస్థాయి సిబ్బంది వారి స్థితిగతులను పరిశీలిస్తూ ఉండాలని ఆదేశించారు. పొరపాటున గర్భిణీ, బాలింత, శిశువులు మరణించినట్లయితే

అందుకు బాధ్యత ఆ ప్రాంతంలో పనిచేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బందితోపాటు, వైద్యులు కూడా బాధ్యులవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి శాంత కుమారి, డెమో అధికారి శ్రీనివాసరావు, ఎస్ఓ నాగేంద్ర కుమార్, డి పి హెచ్ ఎన్ ఓ మంజుల, డాక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## స్త్రీ శక్తి" ఉచిత బస్సు ప్రయాణం విజయోత్సవ సభను జయప్రదం చేయండి: కటికల బాలకృష్ణ



ఐఎన్ బి టైమ్స్, కారంపూడి ప్రతినిధి, ఆగష్టు 28 బీ
సూపర్ సిక్స్ హామీల్లో కీలక పథకమైన స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని విజయవంతంగా అమలు చేసి, మహిళామణులు అందరికి ఆర్థిక భరోసాను చేకూర్చిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపేందుకు మహిళలచే కారంపూడి మండల కేంద్రంలోని ఆర్%డ%బి బంగ్లా ఎదురుగా నేడు జరిగే విజయోత్సవ సభను జయప్రదం చేయాలని కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ కోరారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలన్నీ 90శాతం అమలయ్యాయని, ఏడాది కాలంలోనే ప్రజలకు సంతృప్తికరమైన సంక్షేమాన్ని చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అందించిందని వివరించారు. మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి పథకాలను అమలు చేసి, ఆడపడుచుల ఆర్థిక ప్రగతికి చేయూతనందిస్తున్నామని ఆయన అన్నారు. ఈ సభకు నియోజకవర్గంలోని అన్నీ మండలాల నుంచి పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

## విద్యార్థుల్లో హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణకు రిస్క్ పర్సెప్షన్ పై అవగాహన మరియు ఆరోగ్య సేవల వినియోగంపై చైతన్యం

ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల ప్రతినిధి ఆగష్టు 28.
రెండు నెలలపాటు జరుగుతున్న, హెచ్ఐవీ/ఎయిడ్స్ ఐఈసీ ప్రచారంలో భాగంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు, పల్నాడు జిల్లా ఎయిడ్స్ నివారణ, మరియు నియంత్రణ సంస్థ మార్గదర్శకత్వంలో, రీడ్స్ టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో, గురువారం రోజు మాచర్ల పల్నాడు గవర్నమెంట్ జూనియర్ కాలేజీ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో మూడవ థీమ్ %-% "రిస్క్ పర్సెప్షన్ అండ్ ప్రమోషన్ ఆఫ్ సర్వీసెస్ ఇన్ హెచ్ఐవీ/ఎయిడ్స్ ప్రివెన్షన్, అండ్ కంట్రోల్" పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.
రిసోర్స్ పర్సన్, మాచర్ల గవర్నమెంట్ హాస్పిటల్ ఐసిటిసి కౌన్సెలర్ బి.శ్రీనివాస్ రావు విద్యార్థులకు రిస్క్ ఫాక్టర్స్, నివారణ చర్యలు, అలాగే ప్రభుత్వ ఆరోగ్య సేవలైన







ఐసిటిసి, ఏఆర్టి సెంటర్లు, ఎస్టిఐ క్లినిక్స్ గురించి వివరించారు.ఈ కార్యక్రమానికి పల్నాడు జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ శివ బాస్కర్, డైరెక్టర్ నాగూర్ వలి, సపోర్ట్ పర్సన్స్‌గా రీడ్స్ ఎన్‌జీవో అవుట్‌రిచ్ వర్కర్ మౌలాబీ, రమాదేవి, పీర్ ఎడ్యుకేటర్స్ మస్తాన్ బి, ఆశా, సహకారం అందించారు. అవగాహన కార్యక్రమం అనంతరం, విద్యార్థులు హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణపై ర్యాలీ నిర్వహించి, సమాజంలో చైతన్యం కలిగించారు. విద్యార్థులు చురుకుగా చర్చల్లో పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఐఈసీ మెటీరియల్స్ ప్రదర్శించబడగా, ఈ కార్యక్రమం ద్వారా అపోహలు తగ్గించడమే కాకుండా, యువతను హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణలో భాగస్వాములుగా చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని తెలియజేశారు.

## మాచర్ల మండలం, పసువేముల గ్రామము లో లింక్ వర్కర్ స్కీము వారి ఆధ్వర్యంలో హెచ్ఐవి పై సందేహాలు మరియు అపోహాలు గురించి అవగాహన కార్యక్రమం









ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల ప్రతినిధి ఆగష్టు 28:
పశువేముల గ్రామంలో ఇంటెన్సిఫైడ్ ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ (ఐ. ఇ. సి) క్యాంపెయిన్ , హెచ్. ఐ. వి / ఎయిడ్స్ నివారణ అవగాహన కార్యక్రమములో భాగంగాఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,హెచ్. ఐ. వి / ఎయిడ్స్ కోసం జిల్లా ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ (దిశ) గుంటూరుజిల్లా , చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం వారి ఆధ్వర్యంలో ఐ . ఇ.సి క్యాంపెయిన్ మరియు యాక్టివిటీస్ ను పశువేముల గ్రామంలో హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన నిర్వహించడం జరిగింది . ప్రతి వారం థీమ్ (8 వారాలు అనగా 2 నెలలు)లలో భాగంగా ఈ వారం అంశము 1. సందేహాలు మరియు అపోహాలు గురించి అవగాహన కలిగించడం జరిగినది.ఈ కార్యక్రమమునకు లింక్ వర్కర్లు రోజా రాణి, శ్రీలత, సాగర్ మరియు దీనకుమారి గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజలకు హెచ్. ఐ. వి / ఎయిడ్స్ అంటే ఏమిటీ అవి ఎన్ని మార్గాలు ద్వారా వస్తుంది అని వివరించడం జరిగింది. హెచ్.ఐ.వి/ఎయిడ్స్ గురించి మరియు అవి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఏ. ఆర్. టి మందులు, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ హెచ్ఐవి పై ఉన్న సందేహాలు మరియు అపోహాల గురించి అవగాహన చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆశ వర్కర్లు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి రమేష్ ఘనంగా అనాధాశ్రమంలో జన్మదిన వేడుకలు.



ఐ ఎన్ బి టైమ్స్ రాజుపాలెం ప్రతినిధి ఆగస్టు 28
రాజుపాలెం సబ్ ఇన్స్పెక్టర్ పనిచేసి ప్రమోషన్ మీద చిలకలూరిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ విధులు నిర్వహిస్తున్న రమేష్ బాబు పుట్టినరోజు పురస్కరించుకొని రాజుపాలెం మండలం కొండమోడు పరిధిలోని వీరమ్మ కాలనీలో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న అనాధ పిల్లల వృద్ధుల ఆశ్రమంలో పి రమేష్ బాబుకు ఆశ్రమలున్న చిన్నారులు వృద్ధులు ఆయనకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ముందు ముందు ఎన్నో ప్రమోషన్ పొంది ఉన్నత స్థాయిలో ఉండాలని ఆశ్రమంలో ఉన్న చిన్నారులు వృద్ధు లు ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఆశ్రమం చైర్మన్ గరికిపాటి శంకర్రావు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## విఘ్నేశ్వరుడి కృపతో వరికపూడిశెల నిర్విఘ్నంగా పూర్తి:

ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



ఐ ఎన్ బి టైమ్స్ వెల్దుర్తి ప్రతినిధి ఆగష్టు 28.
విఘ్నేశ్వరుడి కృపతో నిర్విఘ్నంగా వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణ పనులు జరగాలని ప్రార్థించినట్లు మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో ఆశీనులైన గణపతికి ఎమ్మెల్యే జూలకంటి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకర్గ సర్వతోముఖాభివృద్ధి,
వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణం శరవేగంగా జరగాలని పూజ కార్యక్రమంలో సంకల్పం చేసుకున్నారు. ప్రజలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తలపట్టిన ప్రతికార్యం విఘ్నాలు తొలగి, విజయవంతంగా పూర్తి కావాలిని స్వామి వారిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే జూలకంటి ఈ సందర్భంగా పేర్కొన్నారు. చవితి పూజ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జూలకంటి సతీమణి శోభారాణి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం విజయోత్సవ సభకు అధిక సంఖ్యలో తరలి రావాలి

ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



ఐఎన్ బి టైమ్స్, వెల్దుర్తి ప్రతినిధి, ఆగష్టు 28బీ
నేడు అనగా 29.08.2025, శుక్రవారం ఉదయం 10 గంటలకు పల్నాడు జిల్లా కారంపూడి మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి బంగ్లా ఎదరుగా నిర్వహించే " స్త్రీ శక్తి %-% మహిళలందకీ ఉచిత బస్ ప్రయాణం" విజయోత్సవ సభకు పెద్ద సంఖ్యలో నియోజకవర్గంలోని మహిళలు, కూటమి పార్టీల మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, పార్టీల పెద్దలు, మహిళా, అభిమాన, స్వచ్ఛంధ సేవా సంఘాల సభ్యులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు.

## సంపాదకీయం

# కేసుల విచారణ..

## తీర్పుల్లోనూ గడువు విధించాలి !

మన న్యాయవ్యవస్థ ఇంకా బ్రిటిష్ కాలంనాటి పరిస్థితులకు అనుగుణంగానే సాగుతోంది. న్యాయ వ్యవస్థతో పాటు చట్టాలు, శిక్షల్లో భారతీయీకరణ జరగాల్సి ఉంది. కొత్త చట్టాలు ప్రవేశ పెట్టిన దరిమిలా దీనిపై చర్చ చేయాలి. రాజకీయ నాయకుల నేరాలకు సంబంధించి ఇటీవల పార్లమెంటులో రాజ్యాంగ సవరణ ప్రవేశ పెట్టిన దరిమిలా అనేక అంశాలపై చర్చించాలి. అలాగే గవర్నర్లు, రాష్ట్రపతి బిల్లుల ఆమోదంలో కాల పరిమితి విధించిన సుప్రీం కోర్టు, తన విషయంలోనూ పరిమితి విధించుకోవాలి. ఏళ్ల తరబడి కేసులు నడవడం, తీర్పులు వచ్చే సరికి కొందరు మరణించడం జరుగుతోంది. ఒక్కో కేసు పరిమిత కాలంలో ముగించేలా సంస్కరణలు రావాలి. ఏ కేసయినా ఏడాదికి మించకుండా చూడాలి. సిబిఐ, ఇడి దాడుల కేసుల్లో కూడా సత్వర విచారణ జరగడం లేదు. ఎపికి సంబంధించి వివేకా హత్య కేసు ఆరేడేళ్లుగా ఎటూ తేలలేదు. సిబిఐ విచారణ జరిపినా దోషులు ఎవ్వరన్నది తేల్చలేదు. ఇకపోతే జగన్ ఐదేళ్లు బెయిల్ మీద ఉంటూ పాలన చేశారు. అనేక కేసులు ఇంకా కొలిక్కి రాలేదు. కెసిఆర్ అవినీతిపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఎలూ తేల్చలేదు. సత్వరంగా కేసులను విచారించి దోషులకు కేసు పడేలా చేయాలి. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేసులో పరస్పర విరుద్ధ తీర్పులు ఇవ్వడమే గాకుండా 17 ఏళ్లుగా కోర్టులో నానింది. రాజకీయ నాయకుల కేసుల విషయంలో మరీ త్వరగా తీర్పులు రావాలి.ఎందుకంటే పెరుగుతున్న నేరాలు, కొత్తకొత్త మోసాలు, ఐటి మోసాలు, అత్యాచారాలు వంటి వాటిని పరిశీలించి చట్టాల ను మార్పు చేసుకోవాల్సి ఉంది. హత్యాచారం ఘటనలు మళ్లీ మ్లీ జరుగుతూనే ఉన్నాయి. అత్యాచారాలపై ప్రజల్లో భయం లేకుండా పోతున్నది. లిక్కర్ కేసులో సత్వర విచారణ సాగడం లేదు. నేతల అవినీతిపైనా విచారణ సాగడం లేదు. ఇప్పటివరకు పనిచేసిన న్యాయమూర్తులు ఆయా సందర్భాల్లో తమ విలువైన సూచనలు చేశారు. వాటిని సలహాలుగా తీసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు సాగాలి. ప్రజలకు ఏంచేస్తే సత్వర న్యాయం అందుతుందో ఆలోచించాలి. అవసరమైతే మాజీ ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తుల సలహాలు తీసుకోవాలి. ప్రతిపేదవాడికి న్యాయం అందించడమే న్యాయమూర్తి ప్రధాన లక్ష్యం కావాలి. దేశంలో న్యాయం పట్ల జరుగుతున్న ఆలస్యాన్ని గుర్తించి సత్వర న్యాయం అందేందుకు అసవరమైన చర్యలను చేపట్టాలి. నిర్ణత కాలంలోగా న్యాయ విచారణలు, తీర్పులు వచ్చేలా నట్టబద్దం చేసుకోవాలి. ఇదే సందర్భంలో పెండింగ్ కేసులు సమస్యగా మారాయని కూడా గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలి. ప్రతి తీర్పులోనూ ప్రజలకు న్యాయం జరిగిందన్న భావన కలగించాలి. రాజకీయ నాయకుల కేసుల విషయంలో త్వరగా విచారణ జరిపి శిక్షలు వేస్తే మంచిది. కోర్టు తీర్పులను అమలు చేయని ప్రభుత్వాలపై కఠిన చర్యలకు అవకాశం ఉండాలి. ఇటీవల పలువురు సుప్రీం చీఫ్ జస్టిస్‌లుగా పనిచేసిన వారు న్యాయవ్యవస్థలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారు. ఇవన్నీ కూడా పేదలకు సత్వర న్యాయం అందాలన్న తపనతో చేసినవే తప్ప మరోటి కాదు. భారత న్యాయ వ్యవస్థ సాధారణ ప్రజలకు ఎంతో దూరంలో నిలిచిందన్న ఆరోపణల్లో వాస్తవాలను గుర్తించాలి. ఇప్పటికీ కోట్ల మంది అణగారిన వర్గాల ప్రజలకు న్యాయ సహాయం అవసరం ఉంది. తమకు అన్యాయం జరిగిందని భావించిన ప్రతి వారూ కోర్టులకు వెళ్లడం లేదు. ఎందుకంటే కోర్టులకు వెళితే తేలేదేమీ లేకపోగా అనవసర కాలయాపన, డబ్బులు దండగ అన్న భావనలో ప్రజలు ఉన్నారు. అవసరమైన వెంటనే న్యాయ వ్యవస్థను ఆశ్రయించడానికి ఇంకా వారు జంకుతూనే ఉన్నారు. న్యాయవ్యవస్థ రాజ్యాంగబద్ధమైన విధులు నిర్వర్తి స్తున్నప్పటికీ నిర్ణీత కాలవ్య వధిలో కోర్టుల్లో కేసులు తేలడంలేదు. తీర్పులు వచ్చాక అమలు కావడం లేదు.అంబేద్కర్ మహాశయుడి ఆలోచనలకు అందని విధంగా మన రాజకీయాలు మారుతున్నాయి. సామాన్యులకు న్యాయం అందకుండా పోతోంది. నిరంతరం రాజకీయ కేసులు తప్ప సామాన్యుల పక్షాన న్యాయవ్యవస్థ బలంగా నిలబడడం లేదు. నేటికీ ఎందరో చేయని నేరాలకు జైళ్లలో మగ్గుతున్నారు. ఇలాంటి వారిని ఎలా బయటకు తీసకుని వస్తారన్నది కూడా ముఖ్యం. అలాగే ఎలాంటి కేసునైనా కనీసం 3నెలల్లో ముగించి తీర్పును ఇచ్చేలా కఠిన చట్టాలను అమలు చేయాలి. తెలంగాణలో పలువురు ఎమ్మెల్యేలపై అనర్హత కేసును మూడు నెలల్లో తేల్చాలని సుప్రీం ఆదేశించింది. నిజానికి ఎన్నికలయిన ఓ నెలరోజుల్లోగా ఎన్నికైన ప్రజాప్రతినిధులపై ఏవైనా కేసులు ఉంటే తేల్చేయాలి. ఏళ్లతరబడి కేసునలు నాన్చేయడం వల్ల ఐదేళ్ల పుణ్యకాలం గడిచిపోతోంది. చిట్టచివరకు ఎన్నికల ముందు తీర్పులు వ్యతిరేకంగా వచ్చినా చేయగలిగేది ఏమీ లేదు. కనుక వీటిపైనా దృష్టి సారించాల్సి ఉంది. న్యాయవ్యవస్థలో సమూల మార్పులు జరగాలని గుర్తు చేసుకోవాలి. ప్రధానంగా స్థానిక భాషల్లో కోర్టు కార్యకలాలపాలు సాగాలి. కోర్టుల్లో న్యాయ చర్చలను స్థానిక భాషల్లో చర్చించేలా చట్టం చేసుకోవాలి. గతంలో ప్రధాని మోడీ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. కాబట్టి ఇప్పుడీ విషయంపై చర్చించాల్సిన అవసరం ఉంది. ప్రజలకు అర్థంకాని భాషలో కాకుండా ప్రజలకు అర్థం అయ్యే భాషలో న్యాయచర్చలు సాగాలి. కోర్టుతీర్పులు స్థానిక భాషల్లో విడుదల చేయాలి. పాలకులు పేదలకు న్యాయన్ని చేరువ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలి. అనేక సంస్కరణలు తీసుకుని వచ్చామని చెబుతున్న ప్రధాని మోడీ ఈ న్యాయవ్యవస్థలో ఉన్న లోటుపాట్లను గుర్తించి తక్షణ చర్యలకు పూనుకోవాలి. పార్లమెంట్ వేదికగా దీనికి శాశ్వత పరిష్కారం చూపాలి. వివేకానందరెడ్డి హ్యతకేసు, కోడికత్తి కేసులు తీసుకుంటే ఎంతలా జాప్యం జరుగుతుందో చూడవచ్చు. పోలీసుల విచారణలో జాప్యం.. కోర్టుల్లో జాప్యం వంటివన్నీ పోవాలి. కేసు తీవ్రతను బట్టి సత్వర విచారణ, తీర్పులు రావాలి.

# భారీ వర్షాలతో ప్రాణనష్టం జరక్కుండా చర్యలు

## మెదక్,కామారెడ్డిల్లో వదరల పరిస్థితిపై ఆరా- అధికారులతో మంత్రుల వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్,ఆగస్టు 28

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏ విధమైన ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా తగు చర్యలు చేపడుతున్నట్టు- రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిల్ల శ్రీధర్ బాబులు స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ వర్షాల పై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగు ఆదేశాలను జారీ చేస్తున్నారని వారు తెలిపారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పరిస్థితులను సమీక్షించారు. ఈ -టె-లికాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గత రాత్రి నుండి భారీ వర్షాలు కురుస్తున్నందున మెదక్, కామారెడ్డి, నిర్మల్, సిరిసిల్ల జిల్లాలకు అదనంగా ఎన్డిఆర్ఎఫ్ బృందాలను పంపాలని ఆదేశించారు. అదేవిధంగా సహాయ పునరావాస చర్యలను చేపట్టేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలని, ఇప్పటికే జిల్లా కలెక్టర్ల వద్ద విపత్తుల నిర్వహణకు సంబంధించిన నిధులు అందుబాటులో ఉన్నాయని, అవసరమైతే మరిన్ని నిధులను కేటాయించడం జరుగు తుందని మంత్రి స్పష్టం చేశారు. మెదక్ జిల్లాలో పోచారం ప్రాజెక్టు డ్యాం పై నుండి నీరు ప్రవ హిస్తుందని, ఈ విషయంలో నదికి సమాంతరంగా ఉన్న కాలువకు గండి కొట్టి నీటిని విడుదల చేసి తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. ఏవైతే ప్రాజెక్టులు చెరువులు పొంగి ప్రవహిస్తున్నాయో ఆయా పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటిపారుదల



శాఖ చీఫ్ ఇంజనీర్లు, ఇతర సీనియర్ ఇంజనీర్లు సంబంధిత ప్రాజెక్టుల నీటి వనరుల చెంతనే ఉండి పరిస్థితులను సమీక్షించాలని మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్ నుండి ఏవిధమైన సహకారం కావాలంటే, అందిస్తామని జిల్లా కలెక్టర్లకు తెలిపారు. ఏదైనా ప్రాజెక్టు, చెరువులు మత్తడి పోస్తే వెంటనే తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని , సంబంధిత శాఖల సీనియర్ ఇంజనీర్లు, జిల్లా ఉన్నతాధికారులు ఆయా ప్రాజెక్టుల స్థలాలలో ఉండి పరిస్థితులను పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.

ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం కలవకుండా చర్యలు చేప ట్టాలని, ముంపుకు గురైన బస్తీలు గ్రామాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి ఆహారం మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని. అన్నారు ముఖ్యంగా పోలీస్ శాఖ ద్వారా ఈ ఆహారం, మంచినీటిని అందించాలన్నారు అంది ంచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ, భారీ వర్షాలు కురుస్తున్న జిల్లాలలో సహాయకురావాస చర్యలను పర్యవేక్షించడానికి, ఇతర సురక్షిత పనులను చేపట్టడానికి సీనియర్ ఐఏఎస్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమిస్తున్నట్టు- తెలిపారు. అదేవిధంగా, సచివాలయంలో 24గంటలు కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేసి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్టు చెప్పారు. భారీ వర్షాలు కురుస్తున్న ప్రస్తుత సమయంలో ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం కల్గకుండ ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా తమకు అండగా ఉంటుందని విశ్వాసాన్ని ప్రజల్లో కల్పించాలని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. మెదక్ కామారెడ్డి నిర్మల్ జిల్లాలకు అదనంగా ఎస్ డి ఆర్ ఎఫ్ బలగాలను పంపిస్తున్నామని, ఇప్పటికే నిర్మల్ కామారెడ్డి జిల్లాలో ఎన్టీఆర్ఎఫ్ బృందాలు కూడా సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటు-న్నాయని సీఎస్ తెలిపారు. వాతావరణ పరిస్థితులను బట్టి వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకుగాను ప్రత్యేకంగా హెలికాప్టర్లను కూడా పంపించేందుకు చర్యలు చేపట్టామని సిఎస్ వివరించారు. ఈ టెలికాన్ఫెన్స్ లో రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జ, పోలీస్ శాఖ అడిషనల్ డీజీ మహేష్ భగవత్, ఫైర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# సహాయకచర్యలకు హెలికాప్టర్లు

## ఆర్మీ హెలికాప్టర్లు పంపాలను బండి ఆదేశం

కరీంనగర్,ఆగస్ట్28

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు పలు జిల్లాలు అతలాకుతలం అవుతున్నాయి. భారీ వర్షాల కారణంగా లోతట్టు- ప్రాంతాల ప్రజలు వరదల్లో చిక్కుకున్నారు. ఈ నేపథ్యంలో వరదల్లో ఉన్నవారిని రక్షించడానికి రాష్ట్రానికి మూడు ఆర్మీ హెలికాప్టర్లు రావాల్సి ఉంది. హెలికాప్టర్లు ఎంతకు రాకపోయే సరికి రక్షణ శాఖ అధికారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోన్ చేసి సమాచారం తెలుసుకున్నారు. హెలికాప్టర్లను సిద్ధం చేసినట్లు- కేంద్ర రక్షణ శాఖ అధికారులు చెప్పారని తెలిపారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో బాధిత ప్రాంతాలకు చాపర్లు రావడంలో ఆలస్య మవుతోందని వివరించారు. ప్రత్యామ్నాయ స్టేషన్ల నుంచి చాపర్లను రప్పించేందుకు చర్యలు చేపడుతు న్నట్లు పేర్కొన్నారు. నాందెడ్, బీదర్ స్టేషన్ల నుంచి చాపర్లను పంపేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నట్లు బండి సంజయ్ స్పష్టం చేశారు. భారీ వర్షాలతో ఎస్సారెస్పీ, మానేరు నదులకు



విపరీతంగా వరద వస్తోందని పేర్కొన్నారు. వరద ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా తరలించే పక్రియను రాష్ట్ర ప్రభుత్వం యుద్ద ప్రాతిపదికన తీసుకుని చర్యలు చేపట్టాలన్నారు.

సహాయక చర్యలకు పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు ఎన్డీఆర్ఎఫ్ టీ-ంలు నిమగ్నమయ్యాయని ఆయన చెప్పుకొచ్చారు. వీలైనంత తొందరగా చాపర్లను పంపాలని కేంద్ర ప్రభుత్వాన్ని బండి సంజయ్ కోరారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ముప్పు ప్రాంతాల వారిని అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. ఏదైనా సమస్య ఎదురైతే.. వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని బండి సంజయ్ సూచిస్తున్నారు. తెలంగాణకు ఆర్మీ హెలికాప్టర్ల రాక ఆలస్యంపై రక్షణ శాఖ అధికారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఫోన్ చేశారు.

తెలంగాణకు మూడు హెలికాప్టర్లను రెడీగా ఉంచామని కేంద్ర రక్షణ శాఖ అధికారులు తెలియజేశారు. ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తుం డటంతో వాతావరణం అనుకూలించక పోవడంతో బాధిత ప్రాంతాలకు చాపర్ల రాక ఆలస్యమవుతోందని అధికారులు వివరించారు.

ప్రత్యామ్నాయ స్టేషన్ల నుండి చాపర్లను రప్పించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారని పేర్కొన్నారు. నాందేడ్, బీదర్ స్టేషన్ల నుండి చాపర్లను పంపేందుకు ప్రయత్ని స్తున్నామని చెప్పారు. భారీ వర్షాలతో ఎస్సారెస్పి, మానేరు నదులకు విపరీతంగా వరద వస్తోందని బండి సంజయ్ చెప్పారు.

# ఎన్‌హెచ్ 44పై రాకపోకలపై ఆంక్షలు

- భారీ వర్షలతో పలుచోట్ల కొట్టుకుపోయిన రోడ్డు
- వాహనాలను దారి మళ్లించినట్లు ట్రీఫిక్ డిసిపి వెల్లడి

హైదరాబాద్ఆగస్టు 28

తెలంగాణ వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో పలుచోట్ల 44వ నంబర్ జాతీయ రహదారి దెబ్బతింది. వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతుండటంతో అధికారులు చర్యలు చేపట్టారు. హైదరాబాద్ నుంచి ఎన్‌హెచ్ 44 వైపు వెళ్లే భారీ వాహనాలను దారి మళ్లిస్తున్నట్లు- సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ గజరావ్ భూపాల్ తెలిపారు. హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వైపు వెళ్తున్న వాహనాలను మేడ్చల్ చెక్‌పోస్ట్ వద్ద మళ్లిస్తున్నట్లు- పేర్కొన్నారు. మేడ్చల్ చెక్‌పోస్ట్, సిద్దిపేట, కరీంనగర్, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, ఆర్మూర్ మీదుగా ఆదిలాబాద్ వెళ్లాలని గజరావ్ భూపాల్ సూచించారు. పోలీసులకు ప్రయాణికులు సహకరించాలని ఆయన కోరారు. దూరప్రాంతాలకు వెళ్లే వారు ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు మళ్లింపు మార్గాలను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. ప్రయాణికులకు సహాయం కోసం ట్రాఫిక్ పోలీసులు, హైవే పెట్రోలింగ్ బృందాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. భారీ వర్షాలతో కామారెడ్డి సమీపంలో 44వ జాతీయ రహదారి ధ్వంసమైందని.. దీంతో 25 శాతం రాకపోకలు మాత్రమే జరుగుతున్నట్లు- ఆ జిల్లా ఎస్పీ రాజేశ్ చంద్ర తెలిపారు. ఈ విషయాన్ని గమనించి వాహనదారులు మేడ్చల్-రామాయంపేట్-కామారెడ్డి-డిచ్‌పల్లి మార్గంలో కాకుండా ప్రత్యామ్నాయ దారుల్లో రాకపోకలు సాగించాలని సూచించారు. భారీ వాహనాలను మేడ్చల్ వద్ద.. సాధారణ వాహనాలను రామాయంపేట వద్ద మళ్లిస్తున్నట్లు- తెలిపారు. ప్రజలు దీన్ని గమనించాలని కోరారు.

ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ మార్గంలో వెళ్లే వాహనదారులకు నిర్మల్ పోలీసులు పలు సూచనలు చేశారు. ఆదిలాబాద్ నుంచి కామారెడ్డి మీదుగా హైదరాబాద్ వెళ్లే వాహనదారులు నిర్మల్



సమీపంలోని కొండాపూర్ బ్రిడ్జి నుంచి ఎడమవైపునకు తిరిగి డైవర్షన్ మార్చుకుని వెళ్లాలని సూచించారు. కొండాపూర్ నుంచి మామడ, ఖానాపూర్‌మెట్, జగిత్యాల, కరీంనగర్ మీదుగా హైదరాబాద్ వెళ్లాలని నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు.




# త్వరలో EPFO 3.0 ప్రారంభం.. దీని స్పెషల్ ఏంటంటే



ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ నుంచి 3.0 పేరుతో మరో కీలక అప్డేట్ రాబోతుంది. ఈ అప్‌గ్రేడ్ దేశవ్యాప్తంగా 8 కోట్లకు పైగా సభ్యులకు వేగవంతమైన సేవలను అందించడానికి రూపొందించబడింది. ఆ వివరాలేంటో ఇక్కడ చూద్దాం.మీ పీఎఫ్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతాను మరింత ఈజీగా యాక్సెస్ చేయాలని చూస్తున్నారా. అయితే మీకు గుడ్ న్యూస్. ఎందుకంటే ఇప్పుడు 3.0 రాబోతోంది. దీనిని మరికొన్ని రోజుల్లో విడుదల చేయనున్నారు. ముందుగా 2.0 వర్షన్ వస్తుంది. దానికి మోడర్న్ టచ్ ఇస్తూ, మరింత వేగవంతంగా, పారదర్శకంగా సేవలు అందించేందుకు టెక్నాలజీ అప్‌గ్రేడ్ చేస్తున్నారు. ఈ ఏడాదిలోనే ఇది కూడా రానుంది. ఇన్ఫోసిస్, విప్రో, లాంటి ప్రముఖ ఐటీ సంస్థలు దీన్ని అభివృద్ధి చేస్తున్నాయి.

స్పెషల్ ఉన్నాయో ఇక్కడ చూద్దాం
ద్వారా కూడా విత్‌డ్రా చేసుకోవచ్చు. అందుకోసం మీరు (యూనివర్సల్ అకౌంట్ నెంబర్) యాక్టివేట్ చేసుకొని, మీ ఆధార్, బ్యాంక్ ఖాతాతో లింక్ చేసుకుని ఉండాలి. ఆ తర్వాత మీ కార్డుతోకి వెళ్లి, అవసరమైన మేరకు డబ్బు తీసుకోవచ్చు. ఇది ప్రత్యేకంగా అత్యవసర సమయాల్లో చాలా ఉపయోగపడుతుంది. UPI ద్వారా కూడా విత్‌డ్రాడిజిటల్ యుగానికి తగ్గట్లు పేమెంట్ గేట్‌వే ద్వారా కూడా మనీ తీసుకోవచ్చు. ఇకపై మీ లాంటి యాప్స్ ద్వారా కూడా మీ %భాఖీ%ను యాక్సెస్ చేసుకోవచ్చు. దీంతోపాటు మీ పేరు, డేట్ ఆఫ్ బర్త్ మార్చుకోవాలని చూసినా, బ్యాంక్

డీటెయిల్స్ అప్‌డేట్ చేసుకోవాలన్నా ఈజీ అవుతుంది.
ఇకపై ఇలాంటి మార్పులకోసం EPFO 3ఆఫీసుకు వెళ్లాల్సిన పని లేదు. EPFO 3 3.0తో EPFO 3ద్వారా వెరిఫై చేసి ఆన్లైన్లోనే మార్చుకోవచ్చు.

మరణానంతరం క్లెయిమ్స్

ఒక వ్యక్తి మృతి చెందినప్పుడు, కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బంది పడతారు. కానీ, %జూఖీ% 3.0లో ఈ క్లెయిమ్స్ ప్రాసెస్ విధానాన్ని చాలా ఈజీగా మార్చారు. మైనర్ల కోసం గార్డియన్‌షిప్ సర్టిఫికెట్ అవసరం లేదు. అవసరమైన డాక్యుమెంట్స్ మాత్రమే ఉంటే చాలు. క్లెయిమ్ త్వరగా సెటిల్ అయిపోతుంది. ఇది వారి కుటుంబాలకు ఆర్థికంగా ఉపయోగపడుతుంది. EPFO 3.0లో కొత్తగా డిజైన్ చేసిన మొబైల్ ఫ్రెండ్లీ ప్లాట్‌ఫామ్ ఉంటుంది. మీరు ఎప్పుడైనా మీ EPFO 3 స్టేటస్, కాంట్రిబ్యూషన్స్, క్లెయిమ్స్ ట్రాక్ చేసుకోవచ్చు.




## దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 1 నుంచి మారనున్న రూల్స్ ఇవే..

ప్రతి నెలా ప్రారంభంలో కొత్త ఆర్థిక మార్గదర్శకాలు అమల్లోకి రానున్నాయి. ఈ క్రమంలో సెప్టెంబర్ 1 నుంచి కొన్ని కీలకమైన ఆర్థిక మార్పులు రాబోతున్నాయి. బ్యాంకింగ్ వ్యవస్థ నుంచి పన్నుల దాకా, పెన్షన్ స్కీమ్స్ నుంచి ఇంధన ధరల వరకూ పలు రంగాల్లో మార్పులు చోటుచేసుకోబోతున్నాయి. ఆ విశేషాలేంటో ఇక్కడ చూద్దాం.

%చీవష =బశ్రీవం ఖీతీశీఎ నావజ్‌వఎవతీ 1ర%: దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 1 నుంచి మారనున్న రూల్స్ ఇవే..బిజినెస్ డెస్క్: ఆర్థిక అంశాలకు సంబంధించి ప్రతి నెలా మొదటి తేదీ నుంచి కొన్ని కొత్త మార్పులు అమల్లోకి వస్తుంటాయి. అదే విధంగా ఈసారి సెప్టెంబర్ 1, 2025 నుంచి కొన్ని రూల్స్ మారబోతున్నాయి

# డెంగ్యూ విజృంభిస్తోంది..

## ఈ సీజన్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలివే!



వర్షాకాలం వచ్చిందంటే చాలు. డెంగ్యూ దోమలు విజృంభిస్తాయి. ఈ సీజన్లో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే ఈ వైరల్ ఫీవర్ నుంచి తప్పించుకోవడం అసాధ్యం. కాబట్టి, డెంగ్యూ బారిన పడకుండా సురక్షితంగా ఉండేందుకు ఈ చిట్కాలు పాటించాల్సిందేనని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు.ప్రతి సంవత్సరం, ఆగస్టు నుంచి అక్టోబర్ మధ్య డెంగ్యూ కేసుల సంఖ్య అమాంతం పెరిగిపోతుంది. చాలా ప్రాంతాల్లో ఈ విషజ్వరాల ధాటికి మంచం ఎక్కేస్తుంటారు. వర్షాకాలంలో పారిశుద్ధ్యం సరిగా లేకపోవడం, మురికి కాలువలు మూసుకుపోవడం, నిలిచి ఉన్న నీరు, అధిక తేమ ఈడిస్ దోమల సంతానోత్పత్తికి స్థావరాలుగా మారతాయి. ప్రభుత్వం ఏటా డెంగ్యూ నివారణ కోసం ప్రత్యేక ప్రజారోగ్య కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ ఎప్పటికప్పుడు ఈ వైరల్ ఫీవర్ జనాలను బెంబేలెత్తిస్తూనే ఉంది. కనీసం ఈ సీజన్లో అయినా డెంగ్యూ దోమ కాటు నుంచి సురక్షితంగా ఉండాలంటే పాటించాల్సిన నివారణ చర్యలు తెలుసుకోండి.

డెంగ్యూ అంటే ఏమిటి?
ఫ్లేవీ విరస్ కుటుంబానికి చెందిన నాలుగు విభిన్న రకాల వైరస్‌లు డెంగ్యూ జ్వరాన్ని కలిగిస్తాయి. ఈ వైరస్‌లు ప్రధానంగా ఆడ ఈడిస్ ఈజిప్టై దోమల కాటుతో ఒక వ్యక్తి నుండి మరొకరికి వ్యాపిస్తాయి. ఒకసారి డెంగ్యూ వచ్చిన తర్వాత ఆ రకం వైరస్‌పై శరీరానికి రోగనిరోధక శక్తి ఏర్పడుతుంది. అదే రకం మళ్లీ దాడి చేయదు. కానీ మిగతా మూడు రకాల వైరస్‌లతో మాత్రం ఇంకా మూడు సార్లు డెంగ్యూ వచ్చే అవకాశం ఉంటుంది. అంటే ఒకరికి జీవితంలో గరిష్ఠంగా నాలుగు సార్లు డెంగ్యూ వచ్చే అవకాశముంది. ముఖ్యంగా, రెండోసారి లేదా మూడోసారి వ్యాధి సోకితే అది పూర్తిగా భిన్నమైన వైరస్ వల్ల రావడం వల్ల జ్వరం తీవ్రతరం కావచ్చు.

డెంగ్యూ నివారణకు పాటించాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు:

1. దోమల కాటు నుంచి రక్షణ పొందేందుకు శరీరం మొత్తం కప్పి ఉంచేలా ఫుల్ హ్యాండ్స్ టాప్స్, ఫుల్ ప్యాంట్లు ధరించాలి.
2. దోమ కాటు నివారణక క్రీములు రాసుకోండి.
3. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోండి. కిటికీలు, తలుపులకు దోమలను అడ్డుకునేలా జాలీలు వేయండి.



# పేరెంట్స్.. బీ అలర్ట్..

డయాబెటిస్‌లో టైప్-1, టైప్-2 అని రెండు రకాలున్నాయి. టైప్-1 డయాబెటిస్ ఎక్కువగా పిల్లలు, యువకులలో కనిపిస్తుంది. జన్యుపరంగా ఈ వ్యాధి వచ్చే అవకాశమున్నందున అదనపు జాగ్రత్త అవసరం. మీ పిల్లల్లో ఈ సంకేతాలు కనిపిస్తుంటే జాగ్రత్త..
ప్రజలు తీసుకుంటున్న అనారోగ్యకరమైన ఆహారం, జీవనశైలి అలవాట్లు వారికే కాదు.

రాబోయే తరాల ఆరోగ్యాన్ని సవాల్ చేస్తున్నాయి. చిన్నవయసులోనే డయాబెటిస్ వంటి ప్రమాదకర వ్యాధి బారిన పడేందుకు కారణమవుతున్నాయి. ఇది జీవనశైలి సంబంధిత వ్యాధి అయినప్పటికీ.. చాలామంది పిల్లలకు జన్యుపరమైన లేదా ఆటో ఇమ్యూన్ డిజార్డర్ తదితర కారణాల వల్ల టైప్ 1 డయాబెటిస్ సోకేందుకు ఛాన్స్ ఉంది. ఈ వ్యాధి శరీరంలో షుగర్ లెవెల్స్ విపరీతంగా పెంచడంతో పాటు బీపీ సహా అనేక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. .టైప్ 1 డయాబెటిస్ సాధారణంగా పిల్లలలో సంభవిస్తుంది. ఇది జన్యుపరంగా వస్తుంది. దీనికి అదనపు జాగ్రత్త అవసరం. లేదంటే పరిస్థితి మరింత దిగజారిపోతుంది. టైప్-1 డయాబెటిస్ ఉన్న పిల్లలను శారీరక శ్రమ, ఆరోగ్యకరమైన ఆహారం విషయంలో నిరంతరం జాగ్రత్త వహించాలి.

లేకపోతే టైప్ 1 డయాబెటిస్ శరీరంలో రోగనిరోధక వ్యవస్థకు కీలకమైన క్లోమగ్రంథిలో ఇన్సులిన్ ఉత్పత్తి చేసే కణాలను నాశనం చేస్తుంది. దీనివల్ల శరీరంలోని కణాలు చక్కెరను ఉపయోగించుకోవడానికి అవసరమైన ఇన్సులిన్ అందదు. అప్పుడు శరీరంలోని రక్త నాళాలలో చక్కెర పేరుకుపోతూ పోతుంది. ఇలా జరిగితే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. ఈ పరిస్థితిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే తేలిగ్గా సమస్య నుంచి బయటపడవచ్చు.. పిల్లలలో టైప్ 1 డయాబెటిస్ యొక్క కొన్ని ముందస్తు హెచ్చరిక సంకేతాలు ఇక్కడ ఉన్నాయి.పిల్లలలో టైప్ 1 డయాబెటిస్ ప్రారంభ సంకేతాలు

తరచుగా మూత్ర విసర్జన (పాలియూరియా): పిల్లలు తరచుగా బాత్రూంకు వెళ్లడం ప్రారంభించవచ్చు. ముఖ్యంగా రాత్రిపూట మూత్ర విసర్జన చేయడానికి మేల్కొంటే అది టైప్ 1 డయాబెటిస్ లక్షణం కావచ్చు. రక్తంలో అధిక గ్లూకోజ్ మూత్రం ద్వారా వెళ్లిపోతుంది కాబట్టి జాగ్రత్త.

## నకిలీ ఔషధాలు పెరిగిపోతున్నాయ్.. అసలైనవో? కాదో? తెలుసుకోండిలా!



మార్కెట్లలో నకిలీ మందుల బెడద రోజురోజుకూ పెరుగుతోంది. దీని కారణంగా ప్రజలు నిజమైన మందులు ఏవో గుర్తించడం కష్టతరం అవుతోంది. ఇటీవల, కోట్లాది రూపాయల విలువైన నకిలీ మందులను వివిధ రాష్ట్రాలకు పంపుతున్న వార్తలు సంచలనం రేపాయి. ఇటీవల ఆగ్రాలో నకిలీ మందుల మార్కెట్‌పై దాడి చేసి రూ.3.32 కోట్ల విలువైన నకిలీ మందులను స్వాధీనం చేసుకున్నారు. ఇదే ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద దాడిగా తెలుస్తోంది. కాబట్టి, ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నిజమైన, నకిలీ మందుల మధ్య తేడాను తప్పక తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

నకిలీ మందులు ఎందుకు ప్రమాదకరం?
అనారోగ్యంతో ఉన్నప్పుడు సరైన మందు కాకుండా నకిలీ మందులు తీసుకుంటే ఏమి జరుగుతుందో ఊహించుకోండి?. ఆరోగ్యం మెరుగుపడటానికి బదులుగా మరింత దిగజారిపోతుంది. కొన్నిసార్లు, నకిలీ మందులలో శరీరానికి హాని కలిగించే రసాయనాలు ఉంటాయి. కాబట్టి వాటిని తీసుకోవడం చాలా ప్రమాదకరం. ముఖ్యంగా అధిక రక్తపోటు, మధుమేహం, గుండె సమస్యలు, క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులు ఉన్నవారికి.

నకిలీ మందులను గుర్తించడానికి టిప్స్
ప్యాకేజింగ్‌ని జాగ్రత్తగా చూడండి. మంచి మందులుసాధారణంగా మంచి నాణ్యత గల ప్యాకేజింగ్ కలిగి ఉంటాయి. నకిలీ మందులు తరచుగా అస్పష్టమైన ముద్రణ, తప్పుగా రాయబడిన పదాలు లేదా వదులుగా ఉండే ప్యాకేజింగ్ కలిగి ఉంటాయి.


బ్యాచ్ నంబర్, గడువు తేదీని తనిఖీ చేయండి. ఈ వివరాలు నిజమైన మందులపై స్పష్టంగా ముద్రించి ఉంటాయి. నకిలీ మందులలో బ్యాచ్ నంబర్ వింతగా కనిపించవచ్చు లేదా అన్ని ప్యాక్‌లలో ఒకే సమాచారం ఉండవచ్చు.

బార్‌కోడ్ లేదా కోడ్‌ను స్కాన్ చేయండి. ఇప్పుడు చాలా కంపెనీలు కోడ్‌లను అందిస్తున్నాయి. వాటిని మొబైల్ ఫోన్‌తో స్కాన్ చేయడం ద్వారా ఆ ఔషధ కంపెనీ వద్ద రికార్డులు ఉన్నాయో లేదో మీకు త్వరగా తెలుస్తుంది.

ఔషధం రంగు, ఆకారాన్ని గమనించండి. నిజమైన ఔషధం రంగు, ఆకారం ఎల్లప్పుడూ ఒకేలా ఉంటాయి. నకిలీ ఔషధం నిస్తేజంగా లేదా అతిగా మెరుస్తూ కనిపించవచ్చు.

### ఘాటి ప్రమోషన్లలో

# కనిపించని అనుష్క




పాన్-ఇండియా స్థాయిలో భారీ అంచనాలతో 'ఘాటి' అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమా సెప్టెంబర్ 5న థియేటర్లలో రిలీజ్‌కి సిద్ధమవుతోంది. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో యాక్షన్ క్రైమ్ డ్రామా, గంజాయి మాఫియా నేపథ్యంలో రూపొందుతున్న ఈ మూవీలో అనుష్క ఓ శక్తివంతమైన గిరిజన మహిళ గా కనిపించనుంది. ఇప్పటికే ఈ సినిమా ఫస్ట్ లుక్‌లో అనుష్క అదిరిపోయే గెటప్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఫ్యాన్స్‌లో ఫుల్ హైప్ నెలకొంది. అయితే ఈ మధ్య కాలంలో సినిమా తో పాటు- ప్రమోషన్స్ విషయంలో కూడా ప్రతి ఒక్క మూవీ టీం చాలా కష్టపడుతున్నారు. కానీ, 'ఘాటి' ప్రమోషన్స్‌లో అనుష్క కనిపించకపోవడం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. అయితే.. ఈ విషయంపై నిర్మాత స్పష్టత ఇచ్చారు.. అనుష్క ప్రమోషన్స్‌లో పాల్గొనబోనని షూటింగ్‌కు ముందే స్పష్టంగా తెలిపింది. ఆ మేరకు ఒప్పందం కూడా కుదిరిందని తెలిపారు. దీంతో ఆమె ఎందుకు ప్రమోషన్స్‌కు దూరంగా ఉన్నది? అనే ప్రశ్న పై టాలీవుడ్ వర్గాల్లో రూమర్లు వినిపిస్తున్నాయి. వ్యక్తిగత కారణాలా, లేదా ఇతర సినిమాల కమిట్‌మెంట్స్ కారణమా అన్నది తెలిదం లేదు. ప్రీరిలీజ్ ఈవెంట్‌కు
అయినా అనుష్క హాజరేయేనా? అనే అంశం ఫ్యాన్స్‌లో చర్చనీయాంశంగా మారింది. అంటే దీని బట్టి సినిమా షూటింగ్ వరకు మాత్రమే అనుష్క కమిటైనట్లు-, ప్రమోషన్, సక్సెస్ మీట్‌లకు హాజరు కారని స్పష్టంగా తెలుస్తోంది. కానీ అనుష్క హాజరు కాలేకపోయినా, ఘాటి టీమ్ దేశవ్యాప్తంగా ప్రమోషన్లకు సిద్దంగా ఉంది.




# బాహుబలి ది ఎపిక్




ప్రభాస్, తమన్నాల రోమాన్స్ కట్ రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కి.. తెలుగు సినిమా ఖ్యాతిని పెంచిన 'బాహుబలి' మరోసారి వండర్స్ సృష్టించడానికి ఒకేచిత్రంగా విడుదలవుతోంది. ఈ చిత్రం విడుదలై పదేళ్లు పూర్తయిన సందర్భంగా మరోసారి ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయనున్నట్లు టీమ్ ప్రకటించింది. రెండు భాగాలుగా వచ్చిన సినిమాలను 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో ఒకే భాగంలో తీసుకురానున్నారు. అయితే అందులోని ఏ సన్నివేశాలను కట్ చేస్తారా? అని అందరిలో ఆసక్తి నెలకొంది. తాజాగా ఓ హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దర్శకధీరుడు ఈ సినిమాకు సంబంధించిన కొన్ని విషయాలను పంచుకున్నారు. బాహుబలి: ది ఎపిక్' రిలీజ్ విషయంలో అన్నిటికంటే కష్టమైన పని ఎడిటింగ్ అన్నరు. రెండూ కలిపి దాదాపు 5 గంటల 27 నిమిషాల రన్-టైమ్ ఉన్నాయి. వీటిని కట్ చేసి ఒక భాగంగా విడుదల చేయాలి. ఏ సన్నివేశాలను ఉంచాలి? వేటిని తీసేయాలి? అనే విషయంపై మేం తీవ్రంగా చర్చించుకుంటున్నట్లు వెల్డించారు. 'బాహుబలి'లోని ప్రతి సన్నివేశం, పాట నాకు విలువైనదే. దేన్ని తీసేయాలో అర్థం కాలేదు. నిడివి తగ్గించాలంటే కొన్ని కట్ చేయక తప్పదు. అందుకే పాట, కొన్ని సన్నివేశాలను తొలగించాలని నిర్ణయించాం. 'కన్నా నిదురించరా' పాటను కట్ చేశాం. అలాగే, ప్రభాస్-తమన్నా మధ్య సాగే కొన్ని రొమాంటిక్ సన్నివేశాలను కూడా తొలగించాలని నిర్ణయించుకున్నాం. 'బాహుబలి: ది ఎపిక్'తో ప్రేక్షకులకు కొత్త అనుభవాన్ని ఇవ్వాలనుకుంటున్నా అని రాజమౌళి తెలిపారు. అక్టోబర్ 31న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీ విడుదల కానుంది. దీని నిడివి విషయంలో ఎన్నోవార్తలు వస్తున్నప్పటికీ చిత్రబృందం మాత్రం ఇప్పటి వరకూ అధికారికంగా స్పందించలేదు. ఎన్ని గంటలు ఉంటుందనే విషయం రాజమౌళికి తప్ప మరెవ్వరికీ తెలియదని నటు-డు రానా తెలిపారు. తాజాగా విడుదలైన ఈ సినిమా టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.

## ఇది కూడా ఆగినట్టేనా తేజు

మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ ప్రస్తుతం ఒక మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్నాడు. బైక్ యాక్సిడెంట్ తరువాత విరూపాక్ష సినిమాతో రీఎంట్రీ ఇచ్చి మంచి విజయాన్ని అందుకున్నాడు.
ఇది కూడా ఆగినట్టేనా తేజు
: మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ ప్రస్తుతం ఒక మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్నాడు. బైక్ యాక్సిడెంట్ తరువాత విరూపాక్షసినిమాతో రీఎంట్రీ ఇచ్చి మంచి విజయాన్ని అందుకున్నాడు. అందులో భాగంగానే తేజ్ మొదట సంపత్ నంది దర్శకత్వంలో గాంజా శంకర్ అని ఒక సినిమా మొదలుపెట్టారు. ఈ సినిమా నుంచి ఫస్ట్ హై పేరుతో ఒక వీడియోను కూడా రిలీజ్ చేశారు.








## రామ్‌చరణ్ పెద్దిలో వేయిమంది డ్యన్సర్లతో షూట్

రామ్‌చరణ్ 'పెద్ది' సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. వినాయక చవితి వేళ కూడా చిత్ర బృందం షూట్‌లో పాల్గొంది. మైసూరులో మొదలైన తాజా షెడ్యూల్‌లో బుధవారం ఓ మాస్ సాంగ్‌ను చిత్రీకరించారు.
జానీ మాస్టర్ ఆధ్వర్యంలో రామ్‌చరణ్‌తోపాటు- 1000 మందికిపైగా డ్యాన్సర్లతో సాంగ్ షూట్ చేపట్టారు. సెట్స్ నుంచే చిత్ర బృందం ప్రేక్షకులకు పండగ శుభాకాంక్షలు తెలిపింది. ఈ మేరకు వీడియో విడుదల చేసింది. గ్రామీణ నేపథ్యంతో తెరకెక్కుతున్న స్పోర్ట్స్ డ్రామా మూవీ ఇది. కొన్ని రోజుల క్రితం రామోజీ ఫిల్మ్ సిటీలో కీలక షెడ్యూల్ షూటింగ్ పూర్తిచేసుకున్న సంగతి తెలిసిందే. 'ఉప్పెన' ఫేం బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్. కన్నడ నటుడు శివ రాజ్‌కుమార్, బాలీవుడ్ నటు-డు దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. హీరో- డైరెక్టర్, హీరో-హీరోయిన్ కాంబినేషన్లతోపాటు- ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఓ షాట్ మరిన్ని అంచనాలు పెంచింది. వచ్చే ఏడాది మార్చి 27న సినిమా విడుదల కానుంది.

## మిరాయ్ ట్రైలర్ విడుదల




యువ నటుడు తేజ సజ్జా ప్రధానపాత్రలో రూపొందుతోన్న చిత్రం 'మిరాయ్'.మంచు మనోజ్ ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో ఇది రానుంది. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. 2 నిమిషాల 58 సెకన్లు ఉన్న ఈ వీడియోలో సినిమాలో వీఎఫ్ఎక్స్ ఎఫెక్ట్‌లు ఏ స్థాయిలో ఉండనున్నాయో చూపారు. డ్రాగన్‌తో హీరో పోరాటం, 'దునియాలో ఏదీ నీది కాదు..' అంటూ వచ్చే డైలాగులు ఆకట్టుకుంటున్నాయి. సెప్టెంబర్ 12న ఈ సినిమా విడుదల కానుంది. టాలీవుడ్ ప్రేక్షకులు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నా చిత్రాలో 'మిరాయ్' ఇకటి. తేజ సజ్జా హీరోగా, కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో రూపొందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైప ప్రతి ఒక్క అప్‌డేట్ లో యాక్షన్ సన్నివేశాలను మరొక స్థాయికి తీసుకెళ్లగా.. తాజాగా ఈ సినిమా -ట్రైలర్ విడుదల చేశారు. కాగా ఈ -ట్రైలర్ మంచి ప్రామిసింగ్‌గా ఉందని చెప్పాలి. ముఖ్యమైన ఓ 9 శక్తివంతమైన గ్రంథాలు.. వాటి కోసం వెతికే విలన్, వాటిని అతనికి చిక్కకుండా చేసేందుకు పోరాటం చేసే హీరో ఈ మధ్యలో సాలిడ్ యాక్షన్, అడ్వెంచర్ ఎలిమెంట్స్ ఊహించని లెవెల్లో ఉన్నాయి. మీ అందరి మెప్పు కోసం వర్క్ చేస్తున్నాను. . నేను ఎల్లప్పుడూ మీ దగ్గరే ఉంటాను, మీ కోసం ప్రెస్ మీట్స్ నిర్వహిస్తాను. ఈ సినిమాలో మంచు మనోజ్ కనిపించిన ప్రతిసారీ ఆడియన్స్‌కు గూస్ బంప్స్ వస్తాయి' అని తెలిపారు. అలా తేజ తన అభిమానుల పట్ల ఉన్న ప్రత్యేక అభిమానాన్ని, వారి కోసం చేస్తున్న కృషిని స్పష్టంగా వ్యక్తం చేశారు.

## 98వ ఆస్కార్ ఎంట్రీ సాధించిన పాపా బుకా




కోలీవుడ్ ప్రముఖ దర్శకుడు పా. రంజిత్ సహ నిర్మాతగా వ్యవహరించిన 'పాపా బుకా' 98వ ఆస్కార్ పురస్కారాల పోటీకి ఎంట్రీ సాధించింది. పపువా న్యూ గినీ దేశం నుంచి అర్హత పొందిన తొలి సినిమాగా రికార్డు నెలకొల్పింది. ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో ఇది పోటీ-పడనుంది. పపువా న్యూ గినీకి చెందిన నోయెలెన్ తౌలాతో కలిసి పా. రంజిత్ , అక్షయ్ కుమార్ పరిజా, ప్రకాశ్ బరే సంయుక్తంగా నిర్మించిన చిత్రమిది. మూడు జాతీయ అవార్డులు అందుకున్న మలయాళ దర్శకుడు బిజుకుమార్ దమోదరన్ తెరకెక్కించడం విశేషం. తమ దేశానికి స్వాతంత్య్రం వచ్చి 50 ఏళ్లు పూర్తికాబోతున్న సందర్భంగా నోయెలెన్.. భారతీయులతో కలిసి ఈ చిత్రాన్ని నిర్మించారు. పా.రంజిత్ సోషల్ మీడియా వేదికగా ఆనందం వ్యక్తం చేశారు. తమ నిర్మాణ సంస్థ నీలం ప్రొడక్షన్స్ గర్వించదగ్గ క్షణమని పేర్కొన్నారు. 'పాపా బుకా' కథను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన వారితో కలిసి పని చేయడాన్ని గౌరవంగా భావిస్తున్నా
నన్నారు. పపువా న్యూ గినీ సినిమాకు ఇది ఒక చరిత్రాత్మక క్షణం. 'పాపా బుకా'.. మన కథలు, మన సంప్రదాయాలను ప్రతిబింబిస్తుంది.